WWW.nindam.co.in


తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మార్చి 15, 2024 | సంపుటి - 20 | సంచిక 184 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## సినిమాల ఎంపికలో రాజమౌళి సలహా పాటిస్తా

బాలీవుడ్ టి అలియా భట్ వెల్లడి సినిమాల ఎంపిక విషయంలో తనకు రాజమౌళి సలహా ఇచ్చారని నటి అలియా భట్ తెలిపారు. 'చిత్రాలను ఎంపిక చేసుకొనే విషయంలో నేను మొదటి నుంచి ఒత్తిడికి లోనవుతుంటాను. తొలినాళ్లలో నా వద్దకు వచ్చిన ప్రతి కథకు ఓకే చెప్పేదాన్ని. ఇప్పుడు ఆ పద్ధతి మారింది. ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు ఎంతకష్టమైన పాత్రనైనా అంగీకరించాలని నిర్ణయించు కున్నా' అని అలియా తెలిపారు.

టీ20 ప్రపంచకప్ ఎంపికకు

## 'ఐపీఎల్' ప్రామాణికం కాదు

**క్రికెటర్లకు స్పష్టం చేసిన బీసీసీఐ**

రాబోయే ఐపీఎల్ 2024 లో సత్తా చాటి ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచ కప్ 2024 కోసం భారత జట్టులో అవకాశం పొందాలని కలలు కంటున్న చాలా మంది క్రికెటర్లకు బీసీసీఐ పెద్ద షాక్ ఇచ్చింది. కొన్ని నివేదికల ప్రకారం 2024 టీ20 ప్రపంచ కప్‌కు ఆటగాళ్లను ఎంపిక చేయడానికి ఐపీఎల్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకోబోమని బీసీసీఐ చెప్పినట్లు సమాచారం.

# 18,629 పేజీల జమిలి నివేదిక

## రాష్ట్రపతి ముర్ముకు అందచేసిన మాజీ రాష్ట్రపతి కోవింద్

### 190 రోజుల పాటు వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ

**న్యూఢిల్లీ,మార్చి14(నినాదం న్యూస్):** జమిలి ఎన్నికలపై అధ్యయనం జరిపిన కోవింద్ కమిటీ తన నివేదికను రాష్ట్రపతి ద్ంరౌపది ముర్ముకు అందచేసింది. ఒకే దేశం.. ఒకే ఎన్నికలు పేరిట దేశంలో అన్ని రకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. తరువాయి 2లో..



# తెలంగాణ బిజెపికి మరో షాక్

- సిఎం రేవంత్‌తో జితేందర్ రెడ్డి భేటీ
- కాంగ్రెస్‌లో చేరేందుకు మాజీ ఎంపి ఆసక్తి
- బిజెపి టిక్కెట్ నిరాకరణతో పార్టీ మారేందుకు నిర్ణయం

**హైదరాబాద్,మార్చి14(నినాదం న్యూస్):** రాష్ట్ర బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. ఎంపీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో జితేందర్ గురువారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చర్చలు జరిపిన అనంతరం కాంగ్రెస్‌లోకి రావడానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారు. బీజేపీ నుంచి మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ ఆశించిన జితేందర్ రెడ్డికి షాక్‌నిస్తూ ఆ టికెట్‌ని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు కేటాయించారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన జితేందర్ కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు తరువాయి 2లో..



# ఏక్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్

## కసరత్తు చేస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ,మార్చి14(నినాదం న్యూస్):** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సమయం ఆసన్నమైంది. భారత ఎన్నికల సంఘం ఒకటి రెండు రోజుల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నోటిఫికేషన్ వివరాలు ప్రకటించే అవకాశం ఉందంటూ జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. నేడో, రెపో షెడ్యూల్ ప్రకటించవచ్చని పేర్కొంటున్నాయి. ప్రకటన తేదీల్లో మార్పు ఏమైనా ఉన్నా ఈ వారంలో షెడ్యూల్ విడుదల కావడం ఖాయమంటూ రిపోర్టులు పేర్కొంటున్నాయి. కాగా లోక్‌సభ ఎన్నికల తరువాయి 2లో..

## కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా మరో ఇద్దరు

ప్రధాని మోదీ అధ్యక్షతన భేటీలో ఆమోదం

జ్ఞానేష్ కుమార్, బల్వీందర్ సంధుల నియామకం

02




18 ఓటిటి ప్లాట్‌ఫామ్‌లపై

# కేంద్రం నిషేధం

## అశ్లీల కంటెంట్ వ్యాప్తి చేస్తున్నందుకు

**న్యూఢిల్లీ,మార్చి14(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం 18 ఓటిటి ప్లాట్‌ఫామ్స్‌పై నిషేధం విధించింది. అశ్లీల కంటెంట్‌ని ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేసింది. ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌కి చెందిన 19 వెబ్‌సైట్‌లు, 10 యాప్స్, 57 సోషల్ మీడియా హ్యాండిల్స్‌ని బ్లాక్ చేస్తున్నట్టు వెల్లడిరచింది. దేశవ్యాప్తంగా ఈ నిషేధం వర్తిస్తుందని తేల్చి చెప్పింది. చాలా రోజులుగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్లాట్‌ఫామ్స్‌కి హెచ్చరికలు జారీ చేసింది. అశ్లీల కంటెంట్‌ని తొలగించాలని ఆదేశించింది.

అయినా స్పందించకపోవడం వల్ల ఇప్పుడు వేటు వేసింది. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మార్చి 12వ తేదీనే ఈ వేటు వేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడిరచాయి. 10 యాప్స్‌ని వెంటనే బ్లాక్ చేయాలని తేల్చి చెప్పారు. ఇందులో గూగుల్ ప్లే స్టోర్‌లో 7 యాప్స్, యాప్‌స్టోర్‌లో మూడు యాప్స్ ఉన్నాయి. నిబంధనల ప్రకారమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్రం వెల్లడిరచింది. సంబంధింత శాఖ అధికారులతో పాటు మహిళా హక్కుల నిపుణులను సంప్రదించిన తరవాతే ఈ నిషేధం విధించింది.



# తెలంగాణకు మోదీ రాక

## నేడు మల్కాజిగిరిలో రోడ్ షో..

### మల్కాజిగిరి నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

**హైదరాబాద్,మార్చి14(నినాదం న్యూస్):** హైదరాబాద్ వేదికగా ప్రధాని నరేంద్రమోదీ లోక్ సభ ఎన్నికలకు శంఖారావాన్ని పూరించనున్నారు. రేపో మాపో ఎన్నికల్ షెడ్యూల్ విడుదల కానుందన్న సంకేతాల నేపథ్యంలో.. మల్కాజ్ గిరిలో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో నిర్వహించనున్నారు. తరువాయి 2లో..

# టెన్త్‌లో నిముషం నిబంధన ఎత్తివేత



## 5 నిముషాల ఆలస్యం అయినా అనుమతి

**హైదరాబాద్,మార్చి14(నినాదం న్యూస్):** 10వ తరగతి విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొంత కాలం నుంచి అమలులో ఉన్న నిమిషం నిబంధనను ఎత్తివేసింది. పరీక్షా కేంద్రానికి హాజరయ్యేందుకు 5 నిమిషాల గ్రేస్ టైం ఇచ్చింది. విద్యార్థులకు కాస్త టెన్షన్ లేకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

02

# కాంగ్రెస్‌లోకి మల్లారెడ్డి..?

నేడు ప్రియాంకతో భేటీ అయ్యే ఛాన్స్

## డికె శివకుమార్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యే భేటీ

- కొడుకుతో కలసి ప్రత్యేకంగా చర్చలు
- కాంగ్రెస్‌లో చేరుతారన్న ప్రచారం జోరు

లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒక్కొరి వెంట ఒకరు కారు దిగుతూ అధికార పార్టీ హస్తంతో దోస్తీ కడుతున్నారు. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలతో పాటు మాజీలుగా మారిన పలువురు కీలక నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.



**బెంగళూరు,మార్చి14(నినాదం న్యూస్):** మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ తో కలిసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కర్నాటక కాంగ్రెస్ నేత డికె శివ కుమార్‌తో మల్లారెడ్డి, భద్రారెడ్డి భేటీ ఆసక్తిగా మారింది. బెంగళూరులో డికెను మల్లారెడ్డి, ఆయన కుమారుడు భద్రారెడ్డి కలిశారు. ఇటీవల ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మల్లారెడ్డి కలిసిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా మల్లారెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారం జరుగుతోంది. మల్లారెడ్డి కాంగ్రెస్‌లో చేరితే మల్కాజ్‌గిరి పార్లమెంట్ టికెట్ తన కుమారుడికి ఇవ్వాల్సిందిగా కోరుతున్నట్టు సమాచారం. బిఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు మల్లారెడ్డి కుమారుడికి ఆ పార్టీ అధినేత కెసిఆర్ ఆఫర్ ఇచ్చినట్టు సమాచారం.

తండ్రీ కుమారులు కాంగ్రెస్ అగ్రనేత డికె శివ కుమార్‌ను కలవడం రాజకీయంగా కలకలం సృష్టిస్తోంది. దీంతో పార్టీకి ఎంతో నమ్మిన బంటుగా ఉండే మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లారెడ్డి త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు స్పష్టం అయ్యింది. ఇప్పటికే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ని మల్లారెడ్డి, మరో నేత మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం కలిసినట్లు తెలుస్తోంది. బెంగళూరులోని ఓ హోటళ్లో డీకే శివకుమార్‌తో మంతనాలు జరిపారు. కాంగ్రెస్‌లో చేరేందుకు ఇరువురు దాదాపు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మల్లారెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అపాయింట్మెంట్ కోరారు. దీన్ని బట్టి అతి త్వరలోనే మల్లారెడ్డి కాంగ్రెస్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ నేతలు వరుసగా కాంగ్రెస్, బీజేపీలోకి జంప్ అవుతున్నారు. దీంతో రానున్న లోక్ సభ ఎన్నికలనాటికి బీఆర్ఎస్ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతోంది.

# సిఎఎను వెనక్కి తీసుకోం

ఇది ఎవరికీ వ్యతిరేకం కాదన్న హోంమంత్రి

విపక్షాల వాదనల్లో అర్థం లేదన్న అమిత్ షా

370 ఆర్టికల్ రద్దు సమయంలోనూ ఇలాగే చేశారని వ్యాఖ్య

02

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు మృతి

**నివాళి అర్పించిన సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**



**హైదరాబాద్, నినాదం న్యూస్:** ఉమ్మడి వరంగల్ జిల్లా చెన్నూరు మాజీ శాసనసభ్యులు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ మాజీ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో ఉన్న పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించారు.

# ఎమ్మెల్యేగా పోటీకే పవన్ మొగ్గు

- పిఠాపురం నుంచి పోటీ చేయనున్న జనసేనాని
- ఆవిర్భావ దినోత్సవంలో స్వయంగా ప్రకటన

**మంగళగిరి :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేసే స్థానంపై ఉత్కంఠ వీడిరది. కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్టు పవన్ స్వయంగా వెల్లడించారు.

02



నినాదం




# 18,629 పేజీల 'జమిలి' నివేదిక

**మొదటిపేజీ తరువాయి**

జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందజేశారు. దాదాపు 190 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలు రంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లు గా బలంగా ప్రచారం చేస్తున్న మోదీ సర్కారు.. 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది.ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని సమాచారం. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందజేయవచ్చని తెలుస్తోంది.దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యా సాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ అధ్యాయనం పూర్తయ్యింది. దేశంలో ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాల్టీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గల సాధ్యాసాధ్యాల పరిశీలనకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కమిటీ ఒకే దేశం`ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికల నిర్వహణ మనదేశంలో ఎంతవరకు సాధ్యం, ఇతర అంశాలపై వివిధ వర్గాల నుంచి సమాచారం, అభిప్రాయాలు సేకరించింది.

# రాష్ట్ర బిజెపికి మరో షాక్

**మొదటిపేజీ తరువాయి**

గురువారం కుటుంబ సభ్యులతో కలిసి సీఎం నివాసానికి వెళ్లిన రేవంత్ రెడ్డిని కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డిలు ఆయను సీఎం నివాసానికి తీసుకెళ్లారు. మహబూబ్ నగర్ ఎంపీ సీటును బీజేపీ హైకమండ్.. డీకె అరుణకు కేటాయించడంతో జితేందర్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణలో రాజకీయ నాయకులు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి జంప్ అవుతున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు.. కేసీఆర్ కు షాకిస్తూ ఇతర పార్టీల్లోకి జంప్ అవుతున్నారు. మరోవైపు, బీజేపీ.. రాష్ట్రంలో మెజార్టీ ఎంపీలు గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా పలువురు బలమైన బీఆర్ఎస్ అభ్యర్థులను పార్టీలో చేర్చుకుని ఎంపీ టికెట్లను కేటాయించింది. ఈ క్రమంలో మాజీ ఎంపీ , సీనియర్ బీజేపీ నేత జితేందర్ రెడ్డికి టిక్కెట్ నిరాకరించారు. మహబూబ్ నగర్ టిక్కెట్‌ను జితేందర్ రెడ్డి ఆశించారు. అయితే ఆ స్థానాన్ని డీకే అరుణకు ఇచ్చారు. అసంతృప్తికి గురైన జితేందర్ రెడ్డితో కాంగ్రెస్ నేతలతో చర్చలు జరిపింది. ప్రస్తుతం మల్కాజిగిరి కోసం బలమైన అభ్యర్థి కోసం కాంగ్రెస్ వెదుకుతోంది. జితేందర్ రెడ్డికి అక్కడ అవకాశం కల్పిస్తామని ఆఫర్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. 2019 ఎన్నికల సందర్భంగా జితేందర్ రెడ్డికి కేసీఆర్ టిక్కెట్ నిరాకరించారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న ఆయనకు టిక్కెట్ ఇవ్వకపోవడంతో బీజేపీలో చేరారు. అప్పటికి డీకే అరుణక బీజేపీ టిక్కెట్ ఖరారు చేసింది. దీంతో ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా డీకే అరుణ కోసం ప్రచారం చేశారు. స్వల్ప తేడాతో డీకే అరుణ పరాజయం పాలయ్యారు. అయితే ఆ తర్వాత ఎంపీ టిక్కెట్ కోసం ఇద్దరు నేతలు గట్టిగా ప్రయత్నించారు. ఒకరిని అసెంబ్లీకి పోటీ చేయించేందుకు హైకమాండ్ ప్రయత్నించింది. కానీ ఇద్దరూ పోటీ చేయలేదు. మహబూబ్ నగర్ అసెంబ్లీ స్థానం నుంచి జితేందర్ రెడ్డి కుమారుడికి చాన్సిచ్చారు. కానీ ఆయన ఘోరంగా ఓడిపోయారు. ఈ క్రమంలో ఎపీ టిక్కెట్ కోసం కూడా జితేందర్ రెడ్డి ప్రయత్నించారు. కానీ డీకే అరుణ గత ఎన్నికల్లో స్వల్ప తేడాతోనే పరాజయం పాలు కావడంతో ఆమెకే చాన్సివ్వాలని నిర్ణయించుకున్నారు. వరుసగా రెండోసారి ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉంటే రాజకీయ భవిష్యత్ గందరగోళంలో పడుతుందన్న ఉద్దేశంతో జితేందర్ రెడ్డి పోటీకి సిద్ధమయ్యారు. అయితే మహబూబ్ నగర్ స్థానం నుంచి ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి ఉన్నారు. ఆయన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడిగా కూడా ఉన్నారు. ఆయనను కాదని జితేందర్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే మల్కాజిగిరి స్థానం ఆయనకు ఆఫర్ చేసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

## ఏక్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్

**మొదటిపేజీ తరువాయి**

షెడ్యూల్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా వెలువడనుంది. జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల సన్నద్ధతపై ఎన్నికల సంఘం బృందం పరిశీలన అనంతరం నోటిఫికేషన్ వెలువడాల్సి ఉందని, అయితే ఎన్నికల సంఘం బుధవారం జమ్ముకాశ్మీర్‌లో పర్యటించడంతో ఇక నోటిఫికేషన్ వెలువడడమే తరువాయి అని జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కాగా సెప్టెంబర్ 30, 2024లోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, రాష్ట్ర హోదాను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు గతేడాది కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితులను పరిశీలించేందుకు ఎన్నికల సంఘం బృందం బుధవారం అక్కడ పర్యటించింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. భద్రతా పరిస్థితిని సమీక్షించిన అనంతరం జమ్మూ కాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలా? లేక వేర్వేరుగా నిర్వహించాలా? అనే దానిపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడిరచారు.

## కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా మరో ఇద్దరు

భారత ఎన్నికల సంఘం కొత్త ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేష్ కుమార్, బల్వీందర్ సంధులను ఎన్నికల సంఘం నియమించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కమిటీతో సమావేశం అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఎన్నికల కమిషనర్ పదవికి అరుణ్ గోయల్ రాజీనామా చేయడం, అనుప్ చంద్ర పాండే పదవీ విరమణ కారణంగా ఈ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ అయ్యాయి. కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ గురువారం సమావేశమైంది. కొత్త ఎన్నికల కమిషనర్ల ఎంపికపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాకముందే.. కమిటీ సభ్యుల్లో ఒకరైన కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌధరీ పేర్లను బయటపెట్టారు. ఈసీలుగా మాజీ అధికారులు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్‌ను ఎంపిక చేసినట్లు మీడియాకు వెల్లడిరచారు. నూతన ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, హోంశాఖ కార్యదర్శి, సిబ్బంది, శిక్షణ వ్యవహారాలశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ ప్రతిపాదిత పేర్లతో జాబితాను రూపొందించింది. అనంతరం మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ సమావేశమై దీనిపై చర్చించింది. ఇందులో అధిర్‌తో పాటు కేంద్రహోం మంత్రి అమిత్ షా సభ్యులుగా ఉన్నారు. ఈ భేటీ అనంతరం అధిర్ మీడియాతో మాట్లాడుతూ.. 'కమిటీలో ప్రభుత్వానికే మెజార్టీ ఉంది. తొలుత నాకు 212 పేర్లను పంపించారు సమావేశానికి 10 నిమిషాల ముందు ఆరుగురు పేర్లను చెప్పారు. చివరకు పంజాబ్‌కు చెందిన సంధూ, కేరళకు చెందిన జ్ఞానేశ్‌ను ఎంపిక చేశారు. ఇది ఏకపక్షమని నేను చెప్పను. కాకపోతే ఈసీల ఎంపికకు అనుసరిస్తున్న ప్రక్రియలో లోపాలున్నాయి. ఎంపిక కమిటీలో సీజేఐ సభ్యులుగా ఉండాలి' అని ఆయన పేర్కొన్నారు. గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ఎన్నికల సంఘంలో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. ఇదిలా ఉండగా.. 'కేంద్ర ఎన్నికల కమిషనర్' (సీఈసీ), 'ఎన్నికల కమిషనర్' (ఈసీ)ల నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)ని మినహాయించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరపనుంది.

## తెలంగాణకు ప్రధాని మోదీ రాక

**మొదటిపేజీ తరువాయి**

మల్కాజ్ గిరి నియోజకవర్గం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. లోక్ సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించి.. మరోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోన్న బీజేపీ.. హైదరాబాద్ లో మల్కాజ్ గిరి స్థానంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. సికింద్రాబాద్ సిట్టింగ్ స్థానం సహా మల్కాజ్ గిరి, చేవెళ్ల, హైదరాబాద్ స్థానాలపై ఫోకస్ పెట్టింది కమలదళం. వరుసగా జాతీయ నేతలు తెలంగాణకు క్యూ కడుతున్నారు. రెండ్రోజుల క్రితం హోంమంత్రి అమిత్ షా నగరంలో పర్యటించగా.. 10 రోజుల వ్యవధిలోనే ప్రధాని మోదీ రెండవసారి రాష్ట్రానికి వస్తుండటం గమనార్హం. నగర శివార్లలోని పటాన్ చెరులో జరిగిన బహిరంగ సభలో మోదీ ఇటీవలే పాల్గొన్న విషయం తెలిసిందే. లోక్ సభ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ.. నగర ఓటర్లను ఆకట్టుకునేందుకు రోడ్ షో లు నిర్వహిస్తోంది. శుక్రవారం మల్కాజ్ గిరిలో సుమారు 5 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహించనుంది. ఈ రోడ్ షో లో ప్రధాని నరేంద్రమోదీ పదేళ్లలో జరిగిన పాలన, కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలు, సాధించిన విజయాలు, చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ లో పోలీసులు ఆంక్షలు విధించారు. మార్చి 15న మల్కాజ్ గిరిలో జరగనున్న సభలో ప్రధాని పాల్గొననున్నారు. మీర్జాల్ గూడ నుంచి మల్కాజ్ గిరి క్రాస్ రోడ్డు వరకూ 5 కిలోమీటర్ల మేర పారా గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్ డ్రోన్లు, రిమోట్ కంట్రోల్ మైక్రో ఎయిర్ క్రాఫ్ట్ లను ఎగురవేసేందుకు అనుమతి లేదని రాచకొండ సీపీ తరుణ్ జోషి ఆదేశించారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 188, 121, 121(ఏ), 287, 336, 337, 338 కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు మృతి



**మొదటిపేజీ తరువాయి**

అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. గత కొన్నాళ్లుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న ఆయన బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం వడ్డే కొత్తపల్లిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, ఎండోక్రైనాలజిస్ట్‌గా అంతర్జాతీయ గుర్తింపు పొందిన డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు స్వస్థలం మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని వడ్డేకొత్తపల్లి. 1974 లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన ఆయన 1984లో డీఎం పట్టా అందుకున్నారు. ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఉద్యోగం ప్రారంభించి, గాంధీ మెడికల్ కాలేజీలో ఎండోక్రైనాలజీ విభాగం అధిపతిగా 1999లో రిటైర్ అయ్యారు. ఆ తర్వాత పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో వివిధ హోదాల్లో కొనసాగి వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని 8 పరిశోధన పత్రాలను ప్రచురించారు. జాతీయ, అంతర్జాతీయ వైద్యుల సొసైటీల్లో సభ్యుడిగా ఉన్న ఆయనకు 2014లో ఎండోక్రైనాలజీ విభాగంలో లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు, 2016లో డయాబెటిక్ విభాగంలో లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులు వరించాయి.సుధాకర్‌రావు తండ్రి యతిరాజారావు ఉమ్మడి ఏపీలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. యతిరాజారావు మంత్రిగా కూడా పనిచేశారు. 1999 నుంచి 2003 వరకు ఎమ్మెల్యేగా ఉన్న సుధాకర్ రావు అంచనాల కమిటీ సభ్యుడిగా, ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్‌గా వ్యవహరించారు. గత ఆగస్టు 14న ఆయనను ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్‌గా నాటి సీఎం కేసీఆర్ నియమించారు.

## టెన్త్‌లో నిముషం నిబంధన ఎత్తివేత

**మొదటిపేజీ తరువాయి**

10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రకటించిన గ్రేస్‌టైమ్ కారణంగా విద్యార్థులను ఉదయం 9.35 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. కాగా మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేశారు. ఎగ్జామ్ సెంటర్ల వద్ద సెల్‌ఫోన్‌లను నిషేధించారు. అలాగే జిరాక్స్ సెంటర్లను మూసేస్తారు. 144 సెఓన్ అమల్లో ఉంటుంది. గతంలో లీకేజ్ అనుభవాల దృష్ట్యా పకడ్బందీ చర్యలకు ప్రభుత్వం ఆదేశించింది.

## ఎమ్మెల్యేగా పోటీకే పవన్ మొగ్గు

**మొదటిపేజీ తరువాయి**

మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ సభలో ఈమేరకు ప్రకటన చేశారు. తనకు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఉందని, ప్రస్తుతానికి ఎంపీగా పోటీ చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. తెదేపా, భాజపాతో పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆరు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ఆయన బుధవారం రాత్రి మరో 9 మందికి పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. వారితో మాట్లాడి ఎన్నికల ప్రచారం చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని పెందుర్తి నియోజకవర్గం నుంచి పంచకర్ల రమేశ్, ఎలమంచిలి నుంచి సుందరపు విజయకుమార్, విశాఖ దక్షిణం నుంచి వంశీకృష్ణయాదవ్ లను పిలిచి మాట్లాడి ప్రచారం చేసుకోవాలని చెప్పారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం అభ్యర్థిగా బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు నుంచి పత్సమట్ల ధర్మరాజు, నరసాపురం నుంచి బొమ్మిడి నాయకర్, భీమవరం నుంచి మంగళవారం పార్టీలో చేరిన పులపర్తి రామాంజనేయులు అభ్యర్థిత్వాలకు ఆమోదం తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజోలు నుంచి దేవవరప్రసాద్ అభ్యర్థిత్వం ఖరారు చేశారు. తిరుపతి నుంచి ఆరణి శ్రీనివాసులుతో భేటీ అయ్యారు. ఈ స్థానం కూడా దాదాపు ఖరారైనట్లేనని చెబుతున్నారు. ఇప్పటికే పార్టీ తరఫున నిడదవోలు నియోజకవర్గం నుంచి కందుల దుర్గేష్, కాకినాడ గ్రామీణం నుంచి పంతం నానాజీ, నెల్లిమర్ల నుంచి లోకం మాధవి పోటీ చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## నేటినుంచి టిజి అమలు

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**హనుమకొండ:**
టీజీ పదంలో తెలంగాణ ఆత్మగౌరవం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రవాణా సంస్థలో ఇక టిఎస్ బదులు టిజి అని రానుందన్నారు. హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో వాహనాల నెంబర్ ప్లేట్ పై ఏపీ బదులుగా టీజీ గా మార్చుకున్నాం. జూన్ 2 రాష్ట్రం విడిపోయే సమయంలో టీజీ అని గెజిట్ ఇస్తే గత ప్రభుత్వం టీఎస్ గా మార్చిందన్నారు పొన్నం. శుక్రవారం నుంచి ప్రతి బండి టీజీ అని రిజిస్ట్రేషన్ అవుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మరోవైపు ప్రమాదాలు జరగకుండా హెవీ వెహికల్స్ డ్రైవర్లకు మరోసారి ఫిట్ నెస్ టెస్టులు చేస్తామన్నారు.

## భూదాన్ భూముల అక్రమాలపై ప్రభుత్వం కొరడా

### మైహోమ్, కీర్తి సిమెంట్స్ కు నోటీసులు జారీ

హైదరాబాద్ :
భూదాన్ భూముల్లో అక్రమాలపై తెలంగాణ ప్రభుత్వం కొరడా రaలిపించింది. భూదాన్ భూములు ఆక్రమించిన వారికి కాంగ్రెస్ సర్కార్ షాక్ ఇచ్చింది. మైహోమ్ సహ మరో నలుగురికి నోటీసులు జారీ చేసింది. ఆక్రమిత 150 ఎకరాల భూదాన్ భూములు ఖాళీ చేయాలంటూ.. భూదాన్ చట్టం సెక్షన్ 24%A% ప్రకారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది ప్రభుత్వం. ఈ భూముల్లో పదేళ్లుగా మైహోమ్ సంస్థ భారీ నిర్మాణాలు చేపట్టింది. భూదాన్ భూముల్లో అక్రమ నిర్మాణాలు కూల్చివేతకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. హుజూర్ నగర్ మెళ్ల చెరువు గ్రామ పంచాయితీ పరిధిలో భూదాన్ భూమి ఆక్రమించుకుని సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. 113 ఎకరాలు మై హోమ్, 18 ఎకరాలు కీర్తి సిమెంట్స్, 21.5 ఎకరాలు కీర్తి సిమెంట్ ఎండి పేరుతో పాటు.. మరో ఇద్దరు రైతుల పేరుమీద 3 ఎకరాలు ఆక్రమణకు గురైందని నోటీసులు జారీ చేశారు. దీనిపై ఈనెల 16న %జజూA% కు హాజరు కావాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. సర్వే నెంబర్ 1057లోని 160 ఎకరాల్లో.. 150 ఎకరాల భూదాన్ భూములు ఆక్రమణ గురైనట్లు ప్రభుత్వం గుర్తించింది.అక్రమంగా భూకబ్జా చేసి నిర్మించిన సిమెంట్ పరిశ్రమలకు రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నోటీసులు పంపారు. భూదాన్ ఉద్యమంలో సేకరించిన భూములను అక్రమంగా కబ్జా చేసినట్లు గుర్తించారు. మై హోమ్ సిమెంట్ పరిశ్రమకు నోటీసులు జారీ చేశారు. అక్రమంగా ఆక్రమించిన 150 ఎకరాల భూదాన్ భూములను ఖాళీ చేయాలని షోకాజ్ నోటీసులు పంపారు. మైహోమ్ సహా మరో నలుగురికి రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నోటీసులు జారీ చేశారు. గత పదేళ్లుగా మేళ్లచెరువు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1057లో 150 ఎకరాల భూదాన్ భూమి అక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. ఇందులో ఉన్న 113 ఎకరాల భూదాన్ భూమిని మైహోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ, కీర్తి సిమెంట్ ఫ్యాక్టరీ 18.20 ఎకరాలు, మరో ఇద్దరు రైతులు 3.19 ఎకరాల భూమిని కబ్జా చేశారు. ఈ నలుగురికీ భూదాన్ గ్రామ్ దాన్ చట్టం సెక్షన్ 24ఏ ద్వారా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు వివరణ ఇవ్వాల్సిందిగా ఈ నెల 16న సీసీఎల్ఏ కార్యాలయంలో హాజరు కావాల్సిందిగా ఆదేశించారు.

# సిఎఎను వెనక్కి తీసుకోం..



**న్యూఢిల్లీ:**

సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని ఇప్పటికే వ్యతిరేకించాయి. తమ రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేయబోమని స్పష్టం చేస్తున్నాయి. ఈ చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్లు కూడా వెల్లువెత్తున్నాయి. పలువురు ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సీఏఏ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఇప్పుడు తీసుకొచ్చిన చట్టం మాత్రం విభజన కారణంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్ దేశాల్లో మతపరమైన హింసను ఎదుర్కొంటూ భారతదేశానికి రావాలని నిర్ణయించుకున్న ముస్లిమేతర మైనారిటీల కోసం ఉద్దేశించినదని షా వెల్లడిరచారు. ఇదే సందర్భంలో విపక్షాలపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలకు ఏ పనీ లేదని అన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్‌ను కూడా స్వార్థ రాజకీయాల కోసం చేసినట్లు వారు విమర్శిస్తుం టారని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోకూడదా..? అని షా ప్రశ్నించారు. ఆర్టికల్ 370 రద్దును కూడా రాజకీయ లబ్ది కోసం చేసినట్లు ప్రతిపక్షాలు పేర్కొన్నాయని అమిత్ షా మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే చట్టాన్ని ఉపసంహరిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని అన్నారు. వారు ఎన్నటికీ అధికారంలోకి రాలేరని, మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని రద్దు చేయడం అసాధ్యమని షా పేర్కొన్నారు. భారత పౌరసత్వం కోసం అందరికీ తలుపులు తెరిచే ఉన్నాయని ఈ సందర్భంగా అమిత్ షా పేర్కొన్నారు. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు చేస్తున్న వాదనలో వాస్తవం లేదన్నారు. అది ఆర్టికల్ 14కు ఎలాంటి భంగం కలిగించదని వెల్లడిరచారు. ఈ చట్టంపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం`2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఓ పోర్టల్‌ను కూడా ప్రారంభించారు. వెబ్ పోర్టల్‌ను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం అందుబాటులోకి తెచ్చింది.

## సంపాదకీయం

# రైతులను ఆదుకోలేని బీమా పథకాలు

ఎన్నికల్లో హామీలు ఇవ్వడం.. గెలిచిన తరవాత నాలుక మడతేయడం నాయకులకు అలవాటుగా మారింది. రైతుల ఆదాయం రెండిరతలు చేస్తామన్న మోడీ హామీ పదేళ్లయినా నెరవేరలేదు. నిజానికి దేశంలో పుష్కలంగా నీటివనరులు, సారవంతమైన భూములు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకునే ఇంజనీరింగ్ నైణ్యాలను పాలకులు ప్రదర్శించడం లేదు. నదీజలాలు సముద్రం పాలుకాకుండా...ఏటా వరదలతో అతలాకుతలం కాకుండా...ఆనకట్టలు కట్టాలన్న స్పృహలేకుండా పోతోంది. డబ్బుల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు పనికారాకుండా పోతున్నాయి. నదుల అనుసంధానం అన్న మాటే మోడీ ఎత్తడం లేదు. దేశంలో అన్నిరకాల పంటలకు అనువైన నేలలు ఉన్నా, సమగ్ర పంటల విధానం రావడం లేదు. దీంతో రైతులకు పంటలను పండిరచడం ఎంత కష్టంగా మారిందో..అమ్ముకోవడం అంతకుమించిన భారంగా మారుతోంది. పంటల కొనుగోళ్లు,బీమాల విషయంలో ప్రభుత్వాలు స్పష్టమైన జాతీయ విధానాల ను అవలంబించడం లేదు. దీంతో పంటలు చేతికి వచ్చినప్పుడు ధరలు లేక పోవడం..పంటలు నష్టపోయి నప్పుడు బీమా సొమ్ము అందక పోవడం షరామామూలుగా మారింది. ప్రధానంగా వాణిజ్యపంటల విషయంలో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. దీనిని సవాల్‌గా తీసుకుని రైతులకు అండగా నిలవాల్సిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా సరైన బీమా విధానం లేదు. ఉన్నా రైతులకు అవగాహన లేదు. దీనిని జాతీయ విధానంగా తీసుకుని రవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా పంటలు నష్టపోతున్నరైతులకు సరైన బీమా సౌకర్యం అందడం లేదు. గ్రామాల వారీగా కాకుండా పంట వారీగా బీమా సౌకర్యం రావాల్సి ఉంది. వ్యవసాయం చుక్కాని లేని నావలా తయారవగా వాణిజ్య పంటల సాగు జూదాన్ని తలదన్నింది. మునుపటి ఏడాది మిర్చికి కాస్త రేటు పడటంతో ఖరీఫ్‌లో రైతులు అటు మళ్లారు. రికార్డు స్థాయిలో ఎపిలో లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఎకరానికి రూ.లక్ష పెట్టుబడి అయింది. కౌలు రైతులకైతే లక్షన్నర. పెట్టుబడులు పూర్తిగా నష్టపోయిన రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మిర్చికి తామర తెగులు పలు రాష్ట్రాల్లో వ్యాపించినందున జాతీయ విపత్తుగా ప్రకటించి సాయం చేయాల్సిన కేంద్రం చేతు లెత్తేసింది. రాష్ట్రం కేంద్రాన్ని నిలదీయకుండా లేఖలతో సరిపెట్టింది. వీరిద్దరి మధ్య రైతులు సమిధలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వమైనా మిర్చి రైతులను ఆదుకుందా అంటే అదీ లేదు. అధ్యయన కమిటీల పేరుతో కాలక్షేపం చేసింది. అలాగే గతంలో వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు స్వల్ప విస్తీర్ణానికి పదో పరకో ఇచ్చి చేతులు దులిపేసుకుంది. ఎంత మందికి ఎంత మొత్తంలో ఎప్పటికి ఇన్సూరెన్స్ వస్తుందో పెద్ద పజిల్ గామారింది. ఒక వైపు అంతుబట్టని తెగుళ్లు, వైరస్‌లు ఇంకో వైపు నకిలీ, కల్తీ విత్తనాల కారణంగా విపరీతంగా నష్ట పోతున్నారు. వీటిని తట్టుకోలేని రైతులు ఉసురు తీసుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆదుకోవడానికి సమగ్ర పంటల బీమా ఉండాల్సిందే. రైతులు ఏ రకంగా పంటలు నష్టపోయినా అండగా ఉండేలా బీమా సౌకర్యం రావాల్సి ఉంది.పట్టెడన్నం పెట్టే రైతులు తమకు చిన్నబాధ వచ్చినా తట్టుకోలేని దైన్య స్థితిలో ఉన్నారు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పత్తి,మిర్చి పంటలతో పాటు,పసుపు రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధానంగా మిర్చి రైతులు తెగుళ్ల కారణంగా లక్షలాది రూపాయాల నష్టాన్ని మూటగట్టుకున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో సాగయ్యే రెండు ప్రధాన వాణిజ్య పంటలు మిరప, పత్తి రైతాంగం ఆసాంతం పెట్టిన పెట్టుబడులు కోల్పోయి ప్రభుత్వ పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. మిర్చికి ఇటీవల రికార్డు ధరలు పెరిగాయి. కానీ ధరలు పలికిన సమయానికి మిర్చి బాగా దెబ్బతింటోంది. ఎపిలో ఎప్పటి నష్టాలకు అప్పుడే పరిహారం అంటున్న సర్కారు మిర్చి, పత్తి విషయంలో నాన్చుడు దారి పట్టి రైతులను క్షోభకు గురి చేస్తోంది. తామర తెగులు సోకి మిర్చి, నకిలీ విత్తనాల వలన పత్తికి నష్టం వాటిల్లగా, ఈ నష్టాలకు ప్రభుత్వ పూచీ ఏమిటో ఇప్పటికైతే స్పష్టత లేదు. వివిధ కారణాలతో పంట నష్ట పోయిన రైతులకు తక్షణం పరిహారం అందించి ఆసరా కల్పించాల్సిన సర్కారే సాకులు చెప్పి పరిహాసం ఆడటం అమానవీయం. పరిహారంపై రైతులకు కనీసం భరోసా సైతం కల్పించకపోవడం అన్యాయం. ప్రభుత్వ తీరుపై ఆగ్రహించిన మిర్చి, పత్తి రైతులు రోడ్డెక్కుతున్నారు. పత్తి రైతుల గోడు చెప్పనలవి కాదు. నకిలీ, కల్తీ, నాసిరకం విత్తనాల వలన పంట నష్టపో యిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించేందుకు 2011లో ప్రభుత్వం ఇచ్చిన జీవో పైనా ఇలాగే కంపెనీలు కోర్టుకెళ్లాయి. ఇక్కడా ప్రభుత్వ స్పందన లేదు. దాంతో ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా ఉందనే భావన కలుగుతోంది. గతంలోనూ నకిలీ మిర్చి నారు, మిర్చి విత్తనాలతో రైతులు నష్టపోయారు. ఇంతా జరుగుతున్నా ఆర్‌బికెలు, గ్రామ సచివాలయాలు, ఇంటెలిజెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖలు ఏం చేస్తున్నాయో తెలీదు. నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. నష్టపోయిన మిర్చి, పత్తి రైతులను సత్వరం ఆదుకోవాలి. వారికి జాతీయస్థాయిలో పంటల బీమాను తీసుకుని రావాలి. అప్పుడే వారికి న్యాయం జరుగుతుంది. ఈ వైపుగా ఆలోచనలు చేసి సమగ్ర పంటల బీమా అమల్లోకి తీసుకుని రావాల్సి ఉంది. అలాగే నకిలీ విత్తనాలు అంటగట్టే వ్యాపారులపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి.

# వినియోగదారుడే రాజు

**మార్చ 15 ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవం సందర్భంగా..**

దేశం ఆర్థికపథంలో దూసుకు పోవాలంటే ప్రజలకు అవసరమైన వస్తువులు ఉత్పత్తి జోరుగా జరిగి అదే వేగంతో అవి అమ్ముడు పోవాలి. వినియోగదారుడు సంతృప్తి చెందినట్లుగా వస్తువుల నాణ్యత ఉంటేనే ఇలా జరుగుతుంది. అలా కానప్పుడు ఆర్థిక వృద్ధి మందగమనంలో కొనసాగుతుంది. ఇక్కడ ఉత్పత్తి అంటే వస్తువులు లేదా సేవలు అని అర్థం. కొంత మంది విక్రేతలు వినియోగ దారులకు విక్రయించి చేతులు దులుపుకుంటున్నారు. అలా కాకుండా ఉత్పత్తిదారులు వినియోగదారులకు కొన్ని హామీలు ఇవ్వవలసి ఉంటుంది. అవి గ్యారంటీ లేదా వారంటీ రూపంలో ఉండవచ్చు. కానీ వినియోగదారుల్లో చైతన్యం లేకపోవడం వలన నష్టపోవాల్సి వస్తుంది.

**అసలు వినియోగదారుడు అంటే ఎవరు ?**

సూక్ష్మంగా చెప్పాలంటే వినియోగదారుడు సమాజంలో వినిమయం చేయబడే వస్తువుల లేదా సేవలను పొందే వ్యక్తి లేదా వ్యక్తులు అని చెప్పొచ్చు. ఆర్థిక రంగం, వ్యాపార రంగం , ప్రచార రంగాలలో, వినియోగదారుడు కంపెనీ, సంస్థలు ఉత్పత్తి చేసే వస్తువులు, వారి సేవలను వినియోగించుకునే వ్యక్తిగా నిర్వచించబడతాడు.ఆర్థిక వ్యవస్థలో వినియోగదారులు కీలక పాత్ర వహిస్తారు. తయారు అయ్యే వస్తువులు కానీ, సేవలను వినియోగదారులు వాడకుంటే ఉత్పత్తిదారులకు ఉత్పత్తి చేయడానికి ప్రేరణనే ఉండదు.

**వినియోగదారుల హక్కులు :**

చట్టం ఆరు రకాలయిన హక్కులు వినియోగదారులకు కల్పించింది. వినియోగదారుడు తమ దీర్ఘకాలిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి మార్కెట్‌లో లభించే ఉత్పత్తి నాణ్యతను నిర్ధారించే భద్రత హక్కును కలిగి ఉంటాడు. వినియోగదారుడు ఉత్పత్తులకు సంబంధించి అవసరమైన అన్ని వివరాలను పొందాలని పట్టుబట్టవచ్చు మరియు దుర్వినియోగాల నుండి తమను తాము రక్షించుకోడానికి సమాచారం పొందే హక్కు ఉంటుంది. సరసమైన ధరలకు మార్కెట్లో లభ్యమయ్యే వివిధ రకాల ఉత్పత్తులకు ప్రాపృత కలిగి ఉండటం వినియోగదారు యొక్క ఎంచుకునే హక్కును కలిగి ఉంటారు. వినియోగదారు యొక్క ఆసక్తిని సముచితంగా పరిగణలోకి తీసుకొని మరియు అలా చేయడానికి వినే హక్కు ద్వారా తగిన ఫోరం ఉండాలి. దోపిడీకి గురైనప్పుడు మరియు న్యాయమైన పరిష్కారం కోసం డిమాండ్ చేసిన సందర్భంలో పరిహారం కోసం దావా వేసే హక్కు వినియోగదారుకు ఉంది. వినియోగదారులకు వారి హక్కుల గురించి తెలుసుకోవడం కూడా బాధ్యత మరియు అందువల్ల వినియోగదారు విద్య హక్కు అంటే సమాచారం కలిగిన వినియోగదారుగా ఉండటానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని పొందే హక్కు కూడా ఉంటుంది.

**వినియోగ దారులు కొన్ని బాధ్యతలు కూడా కలిగి ఉండాలి :**

కొనుగోలు చేసే ముందు వినియోగదారుడు ఉత్పత్తులు మరియు సేవల భద్రత మరియు నాణ్యతను గుర్తుంచుకోవాలి. తమకు ఏమి కావాలో మరియు అవసరమైన దాని గురించి బాగా శ్రద్ధ వహించాలి. వ్యాపారులకు వారు ఖచ్చితంగా ఏమి కోరుకుంటున్నారో చెప్పాలి. వస్తువులు లేదా సేవల పట్ల వారి అసంతృప్తిని నిజాయితీగా మరియు న్యాయమైన రీతిలో వ్యక్తం చేయడం మరియు దాఖలు చేయడం వినియోగదారు బాధ్యత. న్యాయంగా ఉండాలి మరియు ఎలాంటి మోసపూరిత అభ్యాసంతో తమను తాము నిమగ్నం చేసుకోకూడదు.

**వినియోగదారుల రక్షణ చట్టాలు :**

ముఖ్యంగా ప్రపంచీకరణ, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, ఇ-కామర్స్ మార్కెట్లు మొదలైన కొత్త యుగంలో వినియోగదారుల రక్షణ కోసం నిబంధనలను మరింత బలోపేతం చేయడానికి, వినియోగదారుల రక్షణ చట్టం 1986 స్థానంలో వినియోగదారుల రక్షణ చట్టం, 2019 రూపొందించబడింది. వినియోగదారుల రక్షణ చట్టం 2019 దాని పరిధిలోని ఇ-కామర్స్ లావాదేవీలను స్పష్టంగా కలిగి ఉంటుంది. డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్ నెట్‌వర్క్ ద్వారా డిజిటల్ ఉత్పత్తులతో సహా వస్తువులు లేదా సేవలను కొనుగోలు చేయడం లేదా విక్రయించడం ఇ-కామర్స్‌గా నిర్వచించబడింది. ప్రజలు మరియు వినియోగదారుల ప్రయోజనాలకు హాని కలిగించే తప్పుడు లేదా తప్పుదారి పట్టించే ప్రకటనలకు సంబంధించిన విషయాలను నియంత్రించడానికి 24.07.2020 నుండి సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ స్థాపించబడింది. ప్రకటనల ఆమోదం కోసం తగిన శ్రద్ధ అవసరం, తద్వారా ఒక ప్రకటనలో అటువంటి ఆమోదం అటువంటి ప్రాతినిధ్యం వహించే వ్యక్తి, సమూహం లేదా సంస్థ యొక్క నిజమైన, సహేతుకమైన ప్రస్తుత అభిప్రాయాన్ని ప్రతిబింబించాలి మరియు దాని గురించి తగిన సమాచారం లేదా అనుభవంపై ఆధారపడి ఉండాలి. గుర్తించబడిన వస్తువులు, ఉత్పత్తి లేదా సేవతో పాటు మోసపూరితంగా ఉండకూడదు. ఇంకా వినియోగ దారులు ఆర్థిక మోసం, ఉద్యోగ మోసం వైవాహిక మోసాల నుండి రక్షణ కలిగిస్తుంది.

**హెల్ప్ లైన్ :**

ఫిర్యాదును నమోదు చేసుకోవడానికి 1800-11-4000 లేదా 1915కు కాల్ చేయవచ్చు. జాతీయ సెలవులు మినహా అన్ని రోజులు ( ఉదయం 08:00 నుండి రాత్రి 08:00 వరకు) ఇది పని చేస్తుంది. 8800001915 నంబరుకు యస్.యం యస్ కూడా చేయవచ్చు.



జనక మోహన రావు దుంగ
శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్
8247045230

# మట్టి పరిమళాలు అద్దిన కవి కందికొండ



## పాటల్లో అసామాన్య అక్షరాలు నిక్షిప్తం

**వరంగల్:**
తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పటి వరకు వచ్చిన పాటల రచయితల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో ప్రత్యేక శైలి ఉంటుంది. ఎవరికి వారు తమ రచలనతో అద్భుతాలు సృష్టించారు. తమ మట్టిపరిమళాలను వెదజల్లారు. అందులో ఎందరో ప్రజలకు తమదైన శైలిలో సాహిత్యాన్ని అందించి సినీ రంగానికి పరిమళాలు అద్దారు. పాటలేకుండా సినిమాను ఊహించడం కష్టం. అలాంటి సందర్భాల్లో కందికొండ యాదగిరి ఓ సామాన్య కుమ్మర కుటుంబంలో జన్మించి చిత్రసీమలో అద్భుతమైన పాటలు అందించడం..అవి కూడా బహుళ జనాదరణ పొందడం నిజంగా గర్వకారణం. అయితే అనూహ్యంగా చిన్న వయసులోనే అతను మరణించాడు. మార్చి 12న వర్ధంతి. ఎందుకనో నటులకు వచ్చిన గుర్తింపు, ఆర్థిక ప్రోత్సాహం కవులకు రావడం లేదు. అందుకు కందికొండ జీవితమే ఉదాహరణ. నిజానికి పాటల రచయితలు కూడా తమవంతుగా డిమాండ్ చేసే స్థాయి రావాలి. మహబూబాబాద్ జిల్లా నర్సంపేట మండలం నాగుర్లపల్లిలో సాంబయ్య`కొమురమ్మలకు జన్మించిన కందికొండ సినీ రంగంలోఓ తనకు కూడా ఓ పేజీ లిఖించుకుంటారని ఓవరు కూడా ఊహించి ఉండరు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన పాటలతో ఊఱ్రూతలూగించిన కందికొండ సహజకవిగా గుర్తింపు పొందారు. తెలంగాణ పాటలు కూడా చాలా రాశారు. 'చిన్ని మాబతుకమ్మ, 'రేలారే రేలారే' 'కన్నేపల్లి జంగలిలో' మొలగునవెన్నో బతుకమ్మ, ఉగాది,సంక్రాంతి,బోనాల సంస్కృతి పాటలు రాశారు. తెలంగాణ ఉద్యమంలో పండుగల సమయంలో ఎక్కడ చూసినా, విన్నా కందికొండ పాటలే వినబడేవి. తెలంగాణ ప్రజలను చైతన్యం చేశారు.తెలంగాణ పదాలలో భాషకు సౌందర్యం తెచ్చారు. ప్రతి తెలంగాణ పౌరున్ని పాటలు కదిలించాయి. అలాగే బి.సిలపై, కుమ్మరోల్లపై పాటలు రాశారు. పి.జి పొలిటికల్ సైన్సుతోపాటు తెలుగు చదవడంతో పాటు... సినిమా పాటలపై పిహెచ్.డి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టా పొందారు. కందికొండ పాటలు చూస్తే ఆయన గ్రామీణ నేపథ్యం ఎంతగా ప్రభావింత చేసిందే అర్థం చేసుకోవచ్చు. బాల్యంనుంచి కష్టపడి పైకి రావడంతో పాటుకుమ్మర కులంలో నిత్యం మట్టితో మమేకం కావడం వల్ల ఆయనకు సాహింతంలో బాగ చేయితిరిగింది. జానపద పాటలన్నీ అద్భుతాలే. సినిమా రంగంలో దర్శకుడు పూరీ జగన్నాద్ 'ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం' లో మల్లీ కూయవే గూవా మోగిన అందెలతో పాట రాసే అవకాశం ఇవ్వడంతో తర్వాత 1300లకు పైగా పాటలు రాశారు. దివంతగ సంగీతదర్శకుడు చక్రీ ప్రోత్సాహంతో పాటలు రాసారు. రజినీకాంత్, బాలకృష్ణ చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, మహేష్‌బాబు, రవితేజ లాంటి పెద్ద హీరోలకు పాటలు రాశారు. అల్లరి పిడుగు, ఆంధ్రవాలా, లింగ, దేశముదురు, అప్తుడు,ఒకరాధా ఇద్దరి కృష్ణుల పెళ్లి, చక్రం పోకిరి, దొంగ దొంగది, రణం, పొగరు, చిన్నోడు, స్టాలిన్, ఆదిలక్ష్మి మొదలగు ఎన్నో సినిమాల్లో రాశారు. 'మన సమ్మా నువుండేచోటు చెప్పమ్మా,' 'చూపులతో గుచ్చి గుచ్చి చంపకే', 'గలగలపారుతున్న గోదారిలా..' రామా రామా , మొ దలగునవి ఎన్నో పాటలు మారుమోగాయి. మట్టి మనిషి, మంచితనానికి మారుపేరు.

# సంగీత దర్శకుడు మహదేవన్ జయంతి

చెన్నె : కె.వి.మహదేవన్ గారి పూర్తి పేరు కృష్ణన్‌కోయిల్ వెంకటాచలం భాగవతార్ మహాదేవన్ సుప్రసిద్ధ తెలుగు చలన చిత్ర సంగీత దర్శకుడు. మహదేవన్ గారు తమిళ, తెలుగు , మళయాళం మొదలైన బాషలలో సంగీత స్వరాలందించారు. మహాదేవన్ 1917లో మార్చి 14న తమిళనాడులోని నాగర్‌కోయిల్‌లో లక్ష్మీ అమ్మాళ్, వెంకటాచలం అయ్యర్ (భాగవతార్) లకు జన్మించాడు. తమిళ అయ్యర్ కుటుంబానికి చెందిన మహాదేవన్ తండ్రి వెంకటాచలం భాగవతార్ గోటు వాద్యంలో నిష్ణాతుడు. వాళ్ల కుటుంబమంతా సంగీతమయమే. మహాదేవన్ తాతగారు తిరువాన్కూరు సంస్థానంలో సంగీత విద్వాంసునిగా పని చేసేవారు. నాలుగేళ్ల ప్రాయంలోనే చిన్నారి మహాదేవన్ నాదస్వర వాద్యానికి ఆకర్షితుడై నాదస్వర విద్వాన్ రాజరత్నం పిల్నై దగ్గర శిష్యరికం చేశాడు. అలాగే బూదంపాడి అరుణాచల కవిరాయర్ వద్ద శాస్త్రీయ సంగీతం నేర్చుకొన్నారు. 'తిరుమంగై ఆళ్వార్' అనే తమిళ సినిమాలో జూనియర్ ఆర్టిస్ట్ గా నటించే అవకాశం లభించింది. చిత్రసీమ పరిశ్రమకి అంతులేని సేవలందించారు. 1952లో ఓ మలయాళీ కుర్రవాడు పరిచయం అయ్యాడు. చాలా కొద్ది కాలంలోనే మహాదేవన్ మనసు గెలుచుకున్నాడు. అతన్ని తన సహాయకునిగా పెట్టుకున్నారు. ఆ కుర్రవాడే పుహళేంది. ఈయన చివరి వరకు మహాదేవన్ తోనే పనిచేశారు. 1958 వ సంవత్సరంలో ప్రతిభా సంస్థ నిర్మించిన దొంగలున్నారు జాగ్రత్త అను సినిమాకు తొలిసారిగా తెలుగులో స్వరాలు అందించారు. అదే సంవత్సరంలో విడుదలైన ముందడుగు సినిమాతో మహాదేవన్ ప్రతిభ బయటపడిరది. మామ వారసులెవ్వరూ సినీ రంగంలోకి రాలేదు. తనలాగ తన పిల్లలు కష్టపడకూడదనుకున్నారాయన. మామకు 82 ఏళ్లు దాటాక 'సహస్ర చంద్రదర్శనం' వేడుక చేశారు. అధిక మాసాలతో కలిపి వెయ్యి పున్నమి చంద్రులను చూసిన వారికి ఈ వేడుక చేస్తారు.

# కొడుకు రాజకీయ ఎదుగుదలే లక్ష్యం

## అమిత్ ప్రత్యక్ష రాజకీయాల కోసం గుత్తా ఎత్తులు

**నల్గొండ :**
జిల్లాలో సీనియర్ బిఆర్ఎస్ నేత,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మరోమారు వార్తల్లో నిలిచారు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న ఆయన రాష్ట్ర రాజకీయాల్లో తన కుమారుడు అమిత్ ఎదుగుదలను చూసి ఆనందించాలని భావిస్తున్నారు. అందుకోసం ఎంపిగా నిలబెట్టే క్రమంలో రాజకీయ ఎత్తులు వేస్తున్నారు. ఇంతకాలం ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న గుత్తా ..ఇప్పుడు సైలెంట్‌గా ఉన్నారు. మండలి ఛైర్మన్ అన్నది అత్యున్నతపదవే అయినా రాజకీయంగా పెద్దగా ముందుకు సాగే ఛాన్స్ ఉండదు. మండలి ఛైర్మన్ కావడంతో జిల్లాలో రాజకీయంగా చక్రం తిప్పే స్థానం ఉండదు. దీనికితోడు గుత్తా సుఖేందర్ రెడ్డికి సొంత జిల్లాలోనే కొందరు పొగ పెడుతున్నారని ప్రచారం ఉంది.మండలి ఛైర్మన్‌గా రెండోసారి అవకాశం ఇచ్చినా...తన కొడుకును ఎంపిగా చూడాలన్న కోరికతో ఉన్నారు. ఈ క్రమంలో ఆయన తనయుడు ఇటీవలే సిఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో భేటీ అయ్యారు. భువనగిరి ఎంపి స్థానం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గుత్తా సుఖేందర్ రెడ్డి వివాద రహితుడిగా మృదు స్వభావి గా పేరుంది. వార్డు సభ్యుడిగా రాజకీయ అరంగ్రేటం చేసిన గుత్తా టీడీపీ నుంచి 1999లో నల్గొండ ఎంపీగా గెలిచి పార్లమెంట్లో అడుగు పెట్టారు. రాజకీయ సమీకరణాల్లో భాగంగా 2009లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో నల్గొండ ఎంపీగా రెండోసారి విజయం సాధించారు. తిరిగి 2014లో వరుసగా మూడోసారి కాంగ్రెస్ ఎంపీగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. మారిన రాజకీయ సమీకరణాలతో తన అనుచరులతో కలిసి గుత్తా సుఖేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పుకున్నారు. రాష్ట్ర స్థాయిలో సీఎం కేసీఆర్ ఏర్పాటుచేసిన రైతు సమన్వయ సమితి తొలి ఛైర్మన్ గా వ్యవహరించాడు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా నామినేట్ అయిన గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన మండలి రెండో ఛైర్మన్ గా 21 నెలలపాటు వ్యవహరించారు. ఆ పదవి నుంచి గుత్తా దిగిపోయిన నాటి నుంచి ఖాళీగానే ఉంది. తిరిగి రెండోసారి 2021 నవంబర్ లో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నిక య్యారు. అయితే కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నప్పటి నుంచి గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాబినెట్ లో బెర్త్ ఆశించారు. ఎప్పుడూ ప్రజాక్షేత్రంలో ఉండేందుకు ఇష్టపడే సుఖేందర్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీలో చేరిన తొలినాళ్లలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిగా ప్రభుత్వం నియమించింది. ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాక 2019 సెప్టెంబర్ 11 నుంచి గతేడాది జూన్ 3వరకు మండలి ఛైర్మన్ గా పనిచేశారు. మరో మారు ఛైర్మన్ పదవి దక్కడంతో ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారనే భావించాలి. అయితే గతంలో గుత్తా శాసన మండలి ఛైర్మన్ అయినప్పటికీ ప్రజలతో, పార్టీ కేడర్ తో సత్సంబందాలు కొనసాగించారు. నాగార్జునసాగర్ ఉపఎన్నిక, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గుత్తా తెరవెనక పాత్ర పోషించారు. మండలి ఛైర్మన్ పదవిలో గుత్తా ఎన్నాళ్లు కొనసాగుతారనే విషయం పక్కన పెడితే భవిష్యత్తులో తన కుమారుడి రాజకీయ ఎదుగుదల కోసం ఆయన తాపత్రయ పడుతున్నారు. కొడుకును ఎంపిగా చేస్తే ఇక తనకు తిరుగుండదని భావిస్తున్నారు. కాంగ్రెస్‌లో టిక్కెట్ లభిస్తే గుత్తా కూడా ప్లేట్ ఫిరాయిస్తారని ప్రచారం ఉంది. అయితే అమిత్‌కు కాంగ్రెస్ టిక్కెట్ ఇస్తుందా అన్నది చూడాలి.

# పౌల్ట్రీ పరిశ్రమలో నష్టాలే ఎక్కువ

**ధరలు పెరుగుతున్నా నష్టాలే అధికం- పరిశ్రమల యజమానుల ఆవేదన**

విజయవాడ : కరోనా దెబ్బతో తొలినాళ్లలో పౌల్ట్రీ పరిశ్రమ విలవిల్లాడుతోంది. చికెన్ అమ్మకాలు తగ్గాయి. పలు ప్రాంతాల్లో అయితే ఏకంగా కోళ్లను బొందపెట్టారు. అమ్ముకోలేక, కోళ్లను సాకలేక రైతులు నానా యాతన పడ్డారు. చికెన్ కిలో ధర 50కి పడిపోయింది. కానీ ఇప్పుడు మళ్లీ ధరలు పెరిగాయి. కిలో 300కుచేరువలోకి వచ్చింది. దీనికితోడు ఎండాకాలం కావడంతో మరింతగా ధరలుపెరిగే అవకాశం ఉంది. అయినా నష్టాలు తప్పడం లేదని పౌల్ట్రీరైతులు ఆందోళన చెందుతున్నారు. గత రెండేళ్లలో కరోనా దెబ్బకు అన్ని రంగాల్లో మాంద్యం నెలకొంది. మార్కెట్లు కుప్పకూలాయి. బంగారం ధరలు అందుకోలేనంతగా పెరుగుతున్నాయి. ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నవారికి ప్రభుత్వం పారిశ్రామిక రాయితీలు ఇస్తూ వస్తోంది. కానీ ధరలతో దెబ్బతింటున్న సామాన్యులకు మాత్రం ఊరట దక్కడం లేదు. రాష్ట్రంలో పౌల్ట్రీరంగం దాదాపు 25 లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నది. కోళ్లు, గుడ్లు మంచి ప్రొటీన్ అని, ఎలాంటి అనుమానాలు లేకుండా తినాలని.. వస్తున్నప్రచారం నేపథ్యంలో ఇప్పుఉడిప్పుడే పౌల్ట్రీ పరిశ్రమ మళ్లీ పుంఉకుంటోంది. కరోనా కారణంగా పౌల్ట్రీ రంగం కుదలేయ్యింది. మనిషి ప్రాణాలతో చెలగాటమాడుతున్న మాయదారి మహమ్మారి కరోనా.. అన్నిరంగాలను దెబ్బేసింది. దీనికి తోడు వేసవిలో సాధారణంగా వచ్చే వైరసతో కోళ్లు చనిపోతుండడం కూడా పరిశ్రమకు శాపంగా మారింది. బర్డ్ ఫ్లూ వచ్చినపుడు ఎలాంటి పరిస్థితి ఉందో కరోనా కారణంగా పరిస్థితి ఘోరంగా ఉంది. కేవలం అపోహల వల్లే పరిశ్రమ దారుణంగా దెబ్బతింది. బర్డ్‌ఫ్లూ సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పావలా వడ్డీకి రుణాలు ఇప్పించాయి. ఇప్పుడు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదుకోకపోతే పౌల్ట్రీ రంగం నామరూపాల్లేకుండా పోతుంది. దీనిపై ఆధారపడ్డ అనేక అనుబంధ పరిశ్రమలూ దెబ్బతింటాయి. దీని నుంచి గట్టెక్కకపోతే ఈ రంగంపై ఆదారపడి జీవిస్తున్న లక్షలాదిమందికి ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉంది.

## (ఆధ్యాత్మిక చింతన )

# సేవాభావమే లక్ష్యం కావాలి

ప్రతి రోజూ తనకు సంబంధం లేని మనిషి క్షేమం కోరి హృదయపూర్వక ప్రార్థన చేసే వ్యక్తికి అదే ఆరోగ్యం, ఆనందం! వాటి కోసం అతడు ఎక్కడికీ వెళ్లనక్కరలేదు. అలా ప్రార్థన చేస్తున్నప్పుడే, శరీరంలో మార్పులు కలుగుతాయి. మనసులో చక్కటి భావ ప్రకంపనలు ఏర్పడి, ధ్యానంగా మారి, రోగాల్ని దూరం చేస్తాయి. ఇది యోగుల బోధ. సర్వుల హితం కోరడంలో ప్రేమ ఇమిడి ఉంటుంది. ఎవరి కోసం వారే ఉంటే, ఆ జీవితం నిష్ఫలం. దానికి ప్రాముఖ్యం, అర్థం ఉండవు. మనిషి జీవితం ఏ క్షణం నుంచి ఇంకొకరి కోసం సాగుతుందో, ఆ క్షణం నుంచే సేవాభావం వెలుగొందుతుంది. సేవ కేవలం హృదయానికి సంబంధించినదై ఉండాలి. దాన్ని ఆలోచనలు, మాటలు అనుసరించాలి. ఆలోచనను హృదయం ఎప్పుడూ మంచి దారిలోనే నడిపిస్తుంది. హృదయం ఒక దిక్సూచి. ప్రేమకు అది కేంద్రస్థానం. సేవ, ప్రేమల్ని మనిషి కళలుగా నేర్చుకోవాలి. అదే సమగ్ర జీవిత కళ. అహంకారాన్ని విడనాడాలి. ఉపనిషత్తులకు ప్రాధాన్యాల పట్టిక ఉంది. అందులో అన్నింటి కన్నా ముందు ఉండేది మానవత్వమే.సకల జీవరాశులూ చల్లగా ఉండాలన్న భావన పెరిగేకొద్దీ, మనిషి అసలైన ఆనందానికి అర్థం తెలుసుకుంటాడు. అటువంటి నామస్మరణ ఉన్న చోట, మంచి వెల్లివిరుస్తుంది. అప్పుడే రుషులు సంతోషిస్తారని, దేవతలు దీవిస్తారని ఉపనిషత్ వాక్యం!

# మున్నూరు కాపుల రెండు దశాబ్దాల కల నెరవేరింది






- సీఎం రేవంత్ రెడ్డి చొరవతో మున్నూరు కాపు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్నూరు కాపు సంఘం

**కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని అరకోటి మున్నూరు కాపుల రెండు దశాబ్దాల పోరాటకల నెరవేరింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మున్నూరు కాపు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన మంత్రివర్గం ఇతర ఎమ్మెల్యేలందరూ సమన్వయంతో ప్రత్యేక కార్పొరేషన్ మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు గురువారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్‌లో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పుప్పాల భాస్కర్ నివాసంలో కృతజ్ఞతా సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బూరుగు భావి హనుమంతరావు అధ్యక్షతన, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యలయం లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటన పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కొండ సురేఖ, మురళి పటేల్ రాష్ట్ర సహచర మంత్రులు అందరికీ తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కుల బాంధవులు అందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతాభినందనలు తెలిపారు. గత రెండున్నర దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్రం మునురుకాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య ఒకే కులం ఒకే సంఘం అని నినాదంతో 33 జిల్లాల్లో లోని ప్రతి గ్రామం ప్రతి పల్లెలో తిరుగుతూ మున్నూరు కాపులు అందరినీ సంఘటితం చేస్తూ మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాలపై ప్రతినిధులపై ఒత్తిడి తెచ్చారని పేర్కొన్నారు. ఈరోజు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కారకులైన కొండా దేవయ్య కు, ఎడ్ల రవి కి, కొత్త లక్ష్మణ్, ఉగ్గే శ్రీనివాస్, బండి సంజీవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల ముందు వారి మేనిఫెస్టోలో కాపు కార్పొరేషన్ విషయాని పొందపరచి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 100 రోజుల గడవక ముందే మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 50 లక్షల మంది మున్నూరు కాపులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన సహచర మంత్రులు అందరికీ రుణపడి ఉంటామని కృతజ్ఞత సభలో పలువురు కాపు సంఘం నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిసిటీ కార్యదర్శి సాయిని శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జగద్గిరిగుట్ట అధ్యక్షులు ఔచర్ల లక్ష్మీనారాయణ, చింతల్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నరేంద్ర కుమార్, పత్తి రాములు, వేషాల సంపత్, సుధాకర్, గాదే నరసింహులు, ముకుంద రావు, ఆకుల రాజ్ కుమార్, కిరణ్, రవి కుమార్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ రావుల శేషగిరి జిహెచ్ఎంసి అడహాక్ కమిటీ సభ్యులుగా నియామకం

- కార్పొరేటర్‌కు పలువురు శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) అడహాక్ కమిటీ సభ్యులుగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి నియమించబడ్డాడు. అదహాక్ కమిటీలో కమిటీ సభ్యులుగా అవకాశం దక్కించుకున్న కార్పొరేటర్ రావుల శేషగిరి కి పలువురు అభిమానులు పార్టీ శ్రేణులు అభినందనలతో కూడిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రావి నారాయణరెడ్డి నగర్ సమీపంలో ఉన్న శ్రీ అన్నపూర్ణాదేవి ఆలయంలో పలువురు అభిమానులు కార్పొరేటర్ రావుల శేషగిరి న శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో డివిజన్ నాయకులు దూలప్ప, కరుణాకర్, మురళీకృష్ణ, ధర్మారెడ్డి, మహేందర్ రెడ్డి, టెంపుల్స్ శ్రీను తదితర బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ల ద్వారా అన్ని కులాలకు లబ్ధి

- ప్రభుత్వ నిర్ణయంతో హర్షం వ్యక్తం చేస్తున్న కుల సంఘాలు
- సీఎం, మంత్రి దామోదర్ చిత్రపటాలకు పాలాభిషేకం



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 14 (నినాదం న్యూస్ )**
కాంగ్రెస్ ప్రభుత్వం 16 కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా అన్ని కులాలకు లబ్ధి చేకూరుతుందని మునిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు పాదాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సతీష్ కుమార్, రాంరెడ్డి, ఎంపీటీసీలు బి. పండు, రాధాబాయి జోషి లు మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్ని కులాలకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అన్ని కులాలకు న్యాయం జరిగేలా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహ గౌడ్, మనోహర్, సుధాకర్ రెడ్డి, నాగేష్, రుద్ర కృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా సేవాదళ్ కార్యదర్శిగా గంగుల అంజలి యాదవ్



- నియామకపత్రం అందజేసిన కొలన్ హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ కైలాష్ హిల్స్ కు చెందిన గంగుల అంజలి యాదవ్ ను తెలంగాణ ప్రదేశ్ మహిళాసేవాదళ్ కార్యదర్శి గా నియమించబడడంతో కాంగ్రెస్ నేతలు ఆమెకు శుభాకాంక్షలు అందజేశారు. అల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్జీ దేశాయ్, నల్గొండ పార్లమెంట్ ఇంచార్జిగా తెలంగాణ ప్రదేశ్ మహిళా సేవాదళ్ మహిళా చీఫ్ భవాని త్రివేది ల ఆదేశాలతో గంగుల అంజలి యాదవ్ ను తెలంగాణ ప్రదేశ్ మహిళా సేవాదళ్ కార్యదర్శిగా నియమించబడ్డారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గంగుల అంజలి యాదవ్ కు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ప్రభావితం చేసి ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను తెలియజేసి పార్లమెంట్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దనోళ్ల సజీవ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం రోడ్ షోను జయప్రదం చేయండి



- బిజెపి గెలుపును ఎవరు ఆపలేరు
- డబ్బు, మద్యం, ప్రలోభాలకు ఈసారి తావులేదు

మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్

**మల్కాజిగిరి, మార్చి 14(నినాదం న్యూస్):** అన్ని సర్వేలు మోదీ కే ఓటు వేస్తారని చెప్తున్నాయని, ఈసారి బిజెపి గెలుపును ఎవరు ఆపలేరని, ఈ ఎన్నికలలో డబ్బు, మద్యం, ప్రలోభాలకు తావు లేదని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి రాజేందర్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ లోని రత్నదీప్ సూపర్ మార్కెట్ వద్ద నున్న బెన్ క్యూట్ హాల్ లో ఈటెల రాజేందర్ విలేకరుల సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు మీర్జాలగూడ చౌరస్తా నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు రోడ్డు షో ఉంటుందన్నారు. మోదీ ని చూసే భాగ్యం కలుగుతుంది రోడ్డుషోలో పాల్గొనాలని అందరూ భావిస్తూ, ప్రజలు పెద్ద ఎత్తున రాబోతున్నారని, ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని సర్వేలు మోదీ కే ఓటు వేస్తారని చెప్తున్నాయని, దేశం సురక్షితంగా ఉండటానికి, ఆర్థికవ్యవస్థలో మూడవ స్థానానికి ఎదగాలంటే, బాంబుల మోతలు లేకుండా ఉండాలంటే మళ్ళీ మోదీ రావాలని కోరుకుంటున్నారని, 500 ఏళ్ల కల రామమందిరం నిర్మాణం చేసి భారతజాతికి అంకితం చేశారు మోదీ. కాంగ్రెస్ నాయకుల ఇళ్ళల్లో ఉన్న కుటుంబసభ్యులు కూడా ఈసారి మోదీ గారికే ఓటు వేస్తామని అంటున్నారని అన్నారు. కాశ్మీర్ లాల్ చౌక్‌లో మువ్వన్నెల జెండా స్వేచ్ఛగా ఎగురవేస్తున్నం. మోదీ హయాంలో స్కాంలు లేవు. అభివృద్ధితో పాటు ఆత్మగౌరవ బావుటా ఎగురవేశారు. తెలంగాణలో 12 పార్లమెంట్ స్థానాలు గెలుచుకోబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు 9,38,000, కాంగ్రెస్ కు 5,83,000, బిజెపి కు 4,25,000 ఓట్లు వచ్చాయి. గతంలో 2018 శాసన సభ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 4 లక్షల మెజారిటీ వస్తే, మూడు నెలల్లోనే బిజెపి లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది. 2018 లో ఎమ్మెల్యే ఎన్నికల్లో 107 స్థానాల్లో బిజెపికి డిపాజిట్ రాలేదు.. కానీ మూడు నెలల్లోనే మోదీ కోసం నాలుగు పార్లమెంట్ స్థానాలు గెలిపించారని, 9 లక్షల ఓట్లు వచ్చినా బిఆర్ఎస్ ఎందుకు ముందుకు రావడం లేదు. అందుకే ఎవరికి ఎన్నిసీట్లు వచ్చినా గెలిచేది బీజేపీనే. టాయిలెట్స్ కట్టించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడిన బిడ్డ నరేంద్ర మోడీ, 2014 కంటే ముందు 75 విమానాశ్రయాలు ఉంటే ఇప్పుడు 150 అయ్యాయి. నేషనల్ హైవే లు, సంస్కృతి సంప్రదాయాలు, అభివృద్ధి, ఆత్మగౌరవం అప్పటికి, ఇప్పటికే నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉంది. మీకు ఓటు వేస్తే ఏం చేయగలరు. దరఖాస్తు ఇచ్చి దండం పెట్టడం తప్ప. మోదీ మొన్న పఠాన్ చేరులో హామీఇచ్చారు. రెండింతల అభివృద్ధి నిధులు ఇస్తామన్నారు. రాజకీయ పార్టీకి లెఫ్టిస్ట్ రైటిస్ట్ ఉండవు. ప్రజలకు సేవచేయడమే లక్షం, ఫిలాసఫీ ప్రజల కోసం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిఎస్ బిజెపి తెలంగాణ కాసం వెంకటేశ్వర్లు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రాంచందర్ రెడ్డి, బిజెపి జాయింట్ ట్రెజరర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ ఆర్ కే శ్రీనివాస్, టీం సాయి, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు వీకే మహేష్, బాల్ లింగం, ధనరాజ్, మోహన్ యాదవ్, జీడి బాలచందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

- రక్తదానం ద్వారా ఆరోగ్యం సిద్ధిస్తుంది
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద





**కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్):** రక్త దనం చేయడం అంటే ఆపదలో ఉన్న మరో ప్రాణాన్ని కాపాడమేనని, రక్త దానం ద్వారా నూతన రక్తం శరీరంలో ఉత్పత్తి అయి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద క్యూసీపీఏ ఛైర్మన్, జీడిమెట్ల గ్రేస్ కాస్పుల్ చర్చ్ పాస్టర్ శౌరి బోల్లేదు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ కు చెందిన పలువురు పాస్టర్లు ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారిని కలిసి ఈనెల 16వ తేదీన శనివారం ఉదయం 9 గంటలకు "గ్రేస్ గాస్పల్ చర్చ్ ఆవరణలో నిర్వహించే రక్తదాన శిబిరం" ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తూఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాషువా, పాస్టర్ స్మిత్ బాబు, పాస్టర్ ధర్మ రాజు తదితరులు పాల్గొన్నారు.


## బట్ట మురళికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మేయర్ దంపతులు



**కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్ట మురళి జన్మదిన వేడుకలు సందర్భంగా గురువారం మేయర్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు కొలను నీలా గోపాల్ రెడ్డిలు బట్ట మురళికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ అధ్యక్షులు సుబ్బారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, సభ్యులు గాలి శ్రీనివాస్, గోల్కొండ శ్రీను, గణేష్, లడ్డు, యుగంధర్, చంద్రమౌళి, రమణ, సురేష్, రమేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి "లాక్రస్ చాంపియన్షిప్"కు క్యాపిటల్ కళాశాల విద్యార్థులు ఎంపిక

- క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తా : ఎమ్మెల్యే కేపీ వివేకానంద
- కళాశాల యాజమాన్యాన్ని అభినందించిన ఎమ్మెల్యే





**కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్):** జాతీయస్థాయి లాక్రిస్ ఛాంపియన్షిప్ క్రీడలకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్ లోని కాపిటల్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని అందుకు సహకరించిన కళాశాల యాజమాన్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభినందించారు. కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద షాపూర్ నగర్ క్యాపిటల్ డిగ్రీ, పిజి కలాశాల చైర్మన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన లాక్రస్ క్రీడాకారులు 19 మంది విద్యార్థులు ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్చి 10వ తేదీన సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో తెలంగాణ ల్యాక్రసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి రాష్ట స్థాయి ల్యాక్రసీ వర్క్ షాప్ అండ్ శిక్షణ " కార్యక్రమం ల్యాక్రసీ ఆట విధానాన్ని ఎమ్మెల్యే ముందు ప్రదర్శించి లాక్రాస్ క్రీడను ఆదరించాలని కోరారు. మార్చి 26వ తేదీన ఢిల్లీలోని ఆగ్రా వద్ద నిర్వహించే జాతీయస్థాయి చాంపియన్షిప్ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద జాతీయస్థాయి ల్యాక్రసీ ఛాంపియన్షిప్ కు కుత్బుల్లాపూర్ కు చెందిన 19 మంది క్రీడాకారులు ఎంపిక కావడం సంతోషించదగ్గ విషయమని, క్రీడాకారులను ప్రోత్సహించడంలో నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో అర్హత సాధించి జాతీయస్థాయికి అర్హత సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సారు... ఐదు నెలలు రారు







- వాలంటీర్ నియామకం.. తొలగింపు
- గందరగోళంగా.. కారేపల్లి బీసీ కాలనీ పాఠశాల

**కారేపల్లి, మార్చి 14 (నినాదం న్యూస్):** ప్రధానంగా పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుడు పెద్దఎత్తున సెలవులతో విదేశాల చుట్టూ పయనమయ్యాడు. ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పరిస్థితి అంతంత మాత్రమే ఉండటంతో కారేపల్లి బీసీ కాలనీలో ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది.

**ఉపాధ్యాయుడు పెద్ద ఎత్తున సెలవులు**

ఈ పాఠశాలలో పనిచేస్తున్న రామగోపి ఉపాధ్యాయుడు గత సంవత్సరం డిసెంబర్ నుండి ఈ ఏడాది ఏప్రిల్ వరకు సెలవులు పెట్టారు. 21 మంది పిల్లలున్న ఈ పాఠశాలలో ఓనమాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతటి దారుణంగా పరిస్థితి ఉన్న ఈ పాఠశాలలో లొసుగులు పెరుమాళ్ళకు ఎరుక అన్న పరిస్థితి నెలకొన్నది.

**వాలంటీర్ నియామకం.. ఎంఈఓ జీతం చెల్లింపు**

పెద్ద ఎత్తున ఉపాధ్యాయుడు రామగోపి సెలవులపై వెళ్లడంతో ఏడాది జనవరి నుండి స్వాతి అనే వాలంటీర్ ను ఎంఈఓ జయరాజు సొంతగా నియమించారు. అంతేకాక నెలకు రూ. 5 వేలు ఎంఈఓ తాను సొంతగా ఇస్తుండటంతో భిన్న అభిప్రాయాలు నెలకొంటున్నాయి. ఒక వాలంటీర్ను నియమించాలంటే జిల్లా విద్యాశాఖ అనుమతి తప్పనిసరిగా ఉండాలి. రామగోపి సెలవులపై వెళ్లడం, ఆమె స్థానంలో స్వాతి నియమించడం చక చక జరిగిపోయాయి.

**అప్పుడే వాలంటీర్ తొలగింపు**

రామగోపి స్థానంలో స్వాతిని నియమించడం, రామ గోపి ఉపాధ్యాయుడు ఏప్రిల్ వరకు సెలవులు, గురువారం వాలంటీర్ని తొలగించాలని ప్రాంత సిఆర్పి ప్రమీలను ఆదేశించడం ప్రశ్నార్థకంగా మారింది. ఉపాధ్యాయుడు భారీ సెలవులు, వాలంటీర్ నియామకం, ఎంఈఓ వాలంటీర్ కు సొంతగా నెలకు 5000 ఇవ్వటం, వెంటనే తొలగించడం వంటి ఇతరత్రా అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని ప్రజల్లో చర్చ మొదలైంది..

## రైతు కుటుంబానికి అపన్న హస్తం



**కారేపల్లి, మార్చి 14 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యా తండా గ్రామానికి చెందిన రైతు గుగులోతు దేశ్య (55) అప్పుల బాధతో మనస్థాపం చెంది ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు దేశ్యా కుటుంబ సభ్యులను గ్రామస్థులతో కలిసి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు. అనంతరం దశదినకర్మల కార్యక్రమానికి సహాయంగా 50 కేజీల బియ్యంను కుటుంబానికి అందజేసి అపన్నహస్తం అందించారు. గ్రామంలో ఆనవాయితీగా వస్తున్న సహాయ కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్ జిల్లా ఇన్చార్జి బాలు నాయక్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భర్త గుగులోత్ భగవాన్ లాల్,మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ శ్రీను, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్, ప్రధాన కార్యదర్శి జర్పుల జగన్ నాయక్, నాయకులు జర్పుల లాలు నాయక్, డాక్టర్ గుగులోత్ బాబులాల్, బానోత్ వెంకట్రామ్,బానోత్ రమేష్,గుగులోత్ శివ,అంగోత్ కుమార్,ఇస్లావత్ కృష్ణ,గుగులోత్ సాయికుమార్,బానోత్ ప్రేమ్,బానోత్ ఉదయ్,అంగోత్ నివాస్,జర్పుల హేమంత్,గ్రామస్థులు వాంకుడోత్ హీరాలాల్,వాంకుడోత్ కృష్ణ,భూక్యా భావుసింగ్,అంగోత్ శివలాల్,భూక్యా బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

- పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలి
- మండల పశువైద్యాధికారి ఉపేందర్



**కారేపల్లి, మార్చి 14 (నినాదం న్యూస్):** కారేపల్లి మండలంలో నేటి శుక్రవారం నుండి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి ఎం. ఉపేందర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కారేపల్లి మండల వ్యాప్తంగా 41 గ్రామపంచాయతీలలో మండల పశు వైద్య సిబ్బంది గ్రామాలలో సందర్శిస్తూ పశువులకు వ్యాధి నివారణ టీకాలు అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొని తమ పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలన్నారు.

## చిన్నారికి పెద్దల ఆశీస్సులు

- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



**కారేపల్లి మార్చి 14 నిఘా న్యూస్:** కారేపల్లి మండల పరిధిలోని సూర్య తండకి చెందిన కారేపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు భూక్య తిలక్ కిషోర్, సౌమ్య దంపతుల కుమారుడు యత్విక్ సాయి మొదటి జన్మదిన వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మాలోతు శకుంతల కిషోర్, కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల మోహన్ కృష్ణ,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,ఎంపిటిసి పార్వతి వీరన్న, ప్రభుత్వ వైద్యులు శ్రేష్ట, చందన, మండలంలో పనిచేస్తున్న తోటి పంచాయితీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, మాజీ ఎంపీకి ఘన సన్మానం



**సంగారెడ్డి ప్రతినిధి మార్చ్ 14 (నినాదం న్యూస్):** వీరశైవ లింగాయత్ లకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి సందర్భంగా నారాయణఖేడ్ లింగాయత్ సమాజం ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ ఎంపీ సురేష్ షేట్కరలను ఘనంగా సన్మానించారు. గురువారం బసవ మంటపంలో ఏర్పాటుచేసిన సమావేశంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో లింగాయత్ లను బీసీగా మార్చడానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. అనంతరం మాజీ పార్లమెంట్ సభ్యులకు మరియు శాసనసభ్యులకు ఇద్దరికీ లింగాయత్ సమాజ్ తరపు నుండి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కరు, వైస్ చైర్మన్ శంకర్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, రాష్ట్ర బసవదల్ సభ్యులు సాగర్ షెట్కార్ మరియు వీరశైవ లింగాయత్ అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి





**పెనుబల్లి, మార్చి 14( నినాదం న్యూస్):** సత్తుపల్లి శాసన సభ్యులుగా 90 రోజుల్లోనే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి అభిప్రాయపడ్డారు. పెనుబల్లి మండల పరిధిలోని తుమ్మలపల్లి, కుప్పనగుంట్ల కోంద్రుపాడు ,టేకులపల్లి, అగ్రహారం, కారాయి గూడెం, రామచంద్ర రావు బంజర్ , మండల పాడు గ్రామంలో లక్షలు వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, బీటీ రోడ్లను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయిని ఆయా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ మొట్టమొదటి మహిళా శాసనసభ్యులుగా నన్ను ఆదరించి గెలిపించినందుకు మీ రుణం తీర్చుకునే అవకాశం దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి... ఇచ్చిన మాట ప్రకారమే అమలు చేస్తామని అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే 4 హామీలను నెరవేర్చి ఐదో హామీగా ఇందిరమ్మ ఇండ్లను భద్రాచలం రాముల వారి సన్నిధిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. నిలువ నీడలేని బీదలకు ముందుగా ఇందిరమ్మ గృహాలను మంజూరు చేస్తామని ఆమె అన్నారు. మండలంలో కుప్పనగుంట పది లక్షల నిధులతో సిసి రోడ్డు, పాత గుప్పెలగుంట్ల గ్రామంలో 15 లక్షలు రూపాయల సిసి రోడ్డు, టేకులపల్లి గ్రామంలో 4.5 కోట్ల బిటి రోడ్డు నిర్మాణం, కోంద్రుపాడు బిటి రోడ్డు15 లక్షలు సీసీ రోడ్డు, తుమ్మలపల్లి ఐదు లక్షలు సీసీ రోడ్డు, మండల పాడు నుంచి మొండికుంట బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలతో పాటు మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలు, ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని మంచినీటి సదుపాయం కల్పించడం జరుగుతుందని, హామీ ఇచ్చారు. ఇతర గ్రామ సమస్యలపై స్థానిక గ్రామస్తులు పలు వినతి పత్రాలు అందించారు. అధికారుల వద్దకు సమస్యలతో వచ్చే ప్రజలను గౌరవంతో సానుకూలంగా వ్యవహరించి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు మసులుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులైన, అధికారులైన ప్రజల కోసమే పని చేయాలని ప్రజాబిష్టం మేరకు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంపిఓ వాల్మీకి కిషోర్, జేఈ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ, నీలాద్రి చైర్మన్ చీకటి నరసింహారావు, బుక్క కృష్ణవేణి, అలుగోజు చిన్న స్వామి, కీసర శ్రీనివాస్ రెడ్డి, పంది వెంకటేశ్వరరావు, మాలోతు రాధాకృష్ణ, వంగ ఝాన్సి నిరంజన్ గౌడ్, పొట్లపల్లి వెంకటేశ్వర్లు, మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతొట్టి కాంతయ్య, ఈడ కమలాకర్ రావు, పిల్లి నవజీవన్, వంకాయలపాటి పవన్, మామిళ్ల సత్యనారాయణ, గోగినేని రమేష్, పసుమర్తి విశ్వనాథ్, గద్దె శ్రీను, శీలం వెంకటేష్ రెడ్డి, కావిటి శ్రీను, వేముల కృష్ణయ్య, గోదా చెన్నారావు, బల్లి కాసులు ,పోతురాజు కిషోర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

- నందిని విక్రమార్క ఫొటోస్ ముద్రించిన క్యాలెండర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు





**కారేపల్లి, మార్చి 14 (నినాదం న్యూస్):** అమ్మ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు నందిని విక్రమార్క ఫొటోస్ తో ముద్రించిన క్యాలెండర్ ను కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఖమ్మం పార్లమెంట్ నాయకురాలు నందిని విక్రమార్క ఫొటోస్ తో ముద్రించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సురేందర్ మనీయర్, ఎస్సీ సెల్ మండల నాయకులు మేదరి టోనీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరలాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ వినోద్ నాయక్, హర్ష నాయక్, నవీన్ నాయక్, వినోద్, రాంబాబు, తురక అనిల్, తాళ్ల సన్నీ, సీనియర్ నాయకులు భీముడు, కడియాల సుధాకర్, అర్జున్ రావు, మహిళ నాయకురాలు గుగులోతు నాగవేణి, గూగులోత్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని యువకుడిని అన్నం ఫౌండేషన్‌కు తరలింపు




**పెనుబల్లి మార్చి 14( నినాదం న్యూస్):** మతిస్థిమితం కోల్పోయిన యువకుడిని అన్నం ఫౌండేషన్ కు తరలించారు. వి యం బంజర్ సెంటర్లో కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయి బస్టాండుల్లో రోడ్ల తిరుగుతున్న యువకుడిని శ్రీ రాజ సాయి మందిరం వారి ఆధ్వర్యంలో అన్నం ఫౌండేషన్ అన్నం శ్రీనివాసరావు మతిస్థిమితం లేని యువకుడిని వి ఎం బంజర్ ఎస్సై కే వెంకటేష్ అనుమతితో ఖమ్మం అనాధ ఆశ్రమానికి తరలించారు. ఈ కార్యక్రమంలో రాజ సాయి మందిరం చైర్మన్ జెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి, మిద్దె స్వామి, బలగాని మధు, సైకిల్ షాప్ నర్సారావు, శీను, చంటి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నం పౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ భూమి పూజ



**కొండాపూర్ మార్చ్ 14 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని తొగరుపల్లి గ్రామంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో ఎస్ డి ఎఫ్ నిధులతో తొగరుపల్లి గ్రామంలోని 11వ వార్డు లో ఉన్నటువంటి ఎస్సీ కమ్యూనిటీ హాల్ ముందు ఉన్నటువంటి స్థలంలో చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికై స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ 5 లక్షల నిధులతో గురువారం రోజున భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల నాయకులు వై.ప్రభు, సునీల్, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి దిశగా పనిచేస్తుందన్నారు ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను దఫలవారీగా అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీల పథకాలు ప్రతి ఒక్కరికి లబ్ధి జరుగుతుందని కార్యక్రమంలో భాగంగా తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్ కుమార్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నర్సమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై ప్రభు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సునీల్, మాజీ సర్పంచ్ యూ. ప్రభాకర్, గ్రామ సంఘ సభ్యులు ఆగమయ్య, కుమార్, దయానంద్, అనిల్, ప్రశాంత్ , ఎస్ చింటూ, సుదీర్, ప్రదీప్, చింటూ, వర కుమార్ పాల్గొన్నారు.

## దాన కిషోర్‌కు వినతిపత్రం అందజేత



**మల్కాజిగిరి, మార్చి 14(నినాదం న్యూస్)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ను గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజిగిరి నియోజకవర్గం లోని ఆర్ యు బి, ఆర్ఓబి లను గౌతమ్ నగర్ లో తాగునీరు 5 ఎంఎల్ రిజర్వాయర్ లను త్వరగా పూర్తిచేయాలని, ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ కు వినతి పత్రంను అందజేశారు. ఈ ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ మల్కాజిగిరి లోని పలు అభివృద్ధి పనులపై ప్రిన్సిపల్ సెక్రెటరీ కలిసి వినతి పత్రంను అందజేయగా, తాను సానుకూలంగా స్పందించడం జరిగిందని, త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, రాము యాదవ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, అనిల్ కిషోర్, ఇబ్రహీం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**మల్కాజిగిరి, మార్చి14(నినాదం న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రోనాల్డ్ రోస్ ను గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజిగిరి నియోజకవర్గం నుండి వచ్చిన వినతి పత్రాలను కమిషనర్ కు అందజేసి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీలైనంత త్వరగా మల్కాజిగిరి నియోజకవర్గం లో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరగా, అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, రాము యాదవ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, అనిల్ కిషోర్, ఇబ్రహీం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన



**నల్గొండ బ్యూరో, మార్చి 14 (నినాదం న్యూస్)**
ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పార్లమెంటు ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని ఆమె కోరారు. అన్ని విషయాలపై నోడల్ టీములకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ ను ఆదేశించారు. మొదటి ర్యాండైజేషన్ తర్వాత పిఓ, ఏపీఓలకు సైతం శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు .ఎన్నికల సామాగ్రికి సంబంధించి ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయి నోడల్ అధికారులతో సంప్రదింపులు చేస్తూ ఎన్నికల సామాగ్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎన్నికల మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి, డిపిఓ మురళిని ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్ లో భాగంగా అవసరమైన వాహనాల ఏర్పాటు, అంతర్రాష్ట్ర సరిహద్దులలో ,జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో సిబ్బంది ని ఏర్పాటు చేయాలని, ఇందులో పోలీస్ ,ఆర్టీవో, ఆర్టీసీ, ఎక్సైజ్ ఉద్యోగులను నియమించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల యాప్ లతో పాటు, ఎంసీఎంసీ, సి- విజిల్ పై కంప్యూటరైజేషన్ ఆన్లైన్ శిక్షణ ఇవ్వాలని కంప్యూటరైజేషన్ నోడల్ అధికారి, డిఐఓ గణపతి రావును ఆదేశించారు .పట్టణ స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, ముఖ్యంగా వలస కూలీలు, దివ్యాంగులు, మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి హోం ఓటింగ్ పై సరైన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిందిగా స్వీప్ నోడల్ అధికారి ,జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డిని ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, అంతర్ రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టుల ఏర్పాటు, సెక్టోరల్ అధికారుల నియామకం, తదితర విషయాలపై దృష్టి సారించాలని అదనపు ఎస్పి రాములు నాయక్ తో కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 24 గంటలు, 42 గంటలు, 72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలపై తు.చ తప్పకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తూ ముందుకు సాగాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి నోడల్ అధికారి, డిప్యూటీ సీఈవో ను ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ వీటన్నిటి పై సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే మీడియా నిర్వహణ, పెయిడ్ న్యూస్ తనిఖీ చేయడం ,ప్రకటనల ముందస్తు అనుమతి వంటి వాటిపై మీడియా నోడల్ అధికారి దృష్టి సారించాలన్నారు. కమ్యూనికేషన్ ప్లాన్ రూపొందించడం, ఓటరు జాబితా తయారు పై సంబంధిత నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించడం , సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలని డిఆర్ఓ రాజ్యలక్ష్మి ని ఆదేశించారు. అబ్జర్వర్లకు ఏర్పాటు చేసే లైసెన్ అధికారులు, దివ్యాంగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసే వీల్ చైర్లు, డేటా, అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాల ఏర్పాటు, పోలింగ్ సిబ్బందికి ,అధికారులకు ఏర్పాటు చేసే సంక్షేమ కార్యక్రమాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, అదనపు ఎస్పీ రాములు నాయక్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి ,నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన వేడుకలు



**చింతపల్లి, మార్చి 14 (నినాదం న్యూస్)**
మండలంలోని వెంకటేశ్వరనగర్‌లో ఉన్న ఒకటవ, రెండవ అంగన్వాడి కేంద్రాలలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి డి పి ఓ. లావణ్య కుమారి మాట్లాడుతూ చిన్నారులకు పోషకాహారాన్ని అందించడంలో తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. అంగన్వాడి ఉపాధ్యాయులు అంగన్వాడి కేంద్రాలకు చిన్నారులను అధిక సంఖ్యలో రప్పించడానికి కృషి చేయాలని అన్నారు. చిన్నారులతోపాటు కిషోర్ బాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలింత స్త్రీలకు పోషకాహారాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని ఆమె సూచించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జ్ఞానేశ్వరీ , ఉపాధ్యాయులు బాదేపల్లి స్వప్న, పారిజాత, యాదమ్మ ,లీలావతి, హెల్పర్లు బక్కమ్మ, ప్రభావతి, ఎల్లమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై వంశీధర్‌ని సన్మానించిన పీస్ కమిటీ సభ్యులు



**కేసముద్రం, మార్చి 14 (నినాదం న్యూస్)**
కేసముద్రం పోలీస్ స్టేషన్ లో ఈరోజు ఉదయం 10 గంటలకు ఎస్సై. వంశీధర్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేసముద్రం మండల పరిధిలోని అన్ని మతాల ప్రతినిధులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్సై. వంశీధర్ మాట్లాడుతూ అన్ని మతాల ప్రజలు మతసామరస్యంతో ఉండాలని సమాజ హితం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలియజేసారు. ఎవరికైనా ఏ ఆపద వచ్చినా మేము మీ కోసం ఉన్నామని అభయమిచ్చారు. అనంతరం యస్.ఐ. అందరికీ తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా అక్కడికి వచ్చిన మత పెద్దలు ఎస్సై.వంశీధర్ ని శాలువాతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పిల్లి కుమారస్వామి, యం.డి.పి.ఎల్.ఎఫ్ మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షుడు ఎలుక ప్రభుజీవన్, కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అప్పాల పేతురు, ముస్లీం మత పెద్దలు మహ్మద్ అలీ, మరియు వోలం శ్రీను,పొదిల్ల నరసింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్యే రేవూరి..



**పరకాల, మార్చి 14 (నినాదం న్యూస్)**
పరకాల నుండి ఎర్రగట్టు గుట్ట రోడ్ నడి కూడ మండలంకంఠత్మకూర్ వాగుపై రూ.10 కోట్లతో ఫోర్ లైన్ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ పరకాల రెండు జాతీయ రహదారులు కలుపుతూ వెళ్ళే రోడ్ కంఠాత్మకూర్ వద్ద గల వాగు వల్ల వర్ష కాలంలో రవాణ వ్యవస్థ దెబ్బతిని ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పదుతున్నారని గత10సంవత్సరాల క్రితం నుండి ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గత సంవత్సరం 7కోట్లతో డబుల్ లైన్ బ్రిడ్జి నిర్మాణానికి అప్పటి ఎం ఎల్ ఏ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభం కూడా చేయలేదని అన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరకాల ప్రాంత అభివృద్ధిని కోసం కంఠాత్మకూర్ వాగుపై రాబోయే 50 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాగుపై ఫోర్ లైన్ హైలెవల్ బ్రిడ్జి అవసరమని గుర్తించి అధికారులతో చర్చించి అందుకు అవసరమయ్యే నిధులు రూ.10 కోట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు సంబంధిత శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మంజూరి కోరుతూ విజ్ఞప్తి చేయడం జరిగినదని వెంటనే వారు మంజూరి ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారు. ఇక్కడ బ్రిడ్జి లేక అనేకమంది ప్రమాదాలకు గురైనారని మా చిరకాల కోరిక నెరవేరనున్నదని ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఫోర్ లైన్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తీసుకుని వచ్చి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల కంఠాత్మకూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి. మండల జెడ్పిటిసి సుమలత కరుణాకర్ నడి కూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్. మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై బురద జల్లడం మానుకోవాలి

- పత్రికలు ప్రజల పక్షాన వ్యవహరించాలి
- ఎంపీపీ చింతలపల్లి మలహార్ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
మల్హర్ రావు మండలంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు పర్యటనలో భాగంగా మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని కస్తూరిబా బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేవలం నాలుగు నిమిషాల విద్యుత్ అంతరాయాన్ని ప్రతిపక్షా పార్టీకి కరపత్రం ల పనిచేసే ఒక పత్రికలో ప్రభుత్వంపై విషం చిమ్మె ప్రయత్నం చేశారని దీన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున మరియు ప్రజల తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని మండల ఎంపీపీ చింతలపల్లి మలహలరావు అన్నారు. పత్రికలు ప్రజల యొక్క అవసరాలను, కష్టాలను ప్రతిబింబించేలా వ్యవహరించాలని ఒకరి స్వార్థం కోసం తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే విద్యుత్ విషయంలో గానీ ఇతర అభివృద్ధి పనులలో గాని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మెరుగైన పనితనంతో ముందుకు సాగుతుందని ఇట్టి విషయాన్ని ప్రజాక్షేత్రంలో నిరూపించడానికి సిద్ధమని ఆయన సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కేవలం 100 రోజుల్లోనే మండలానికి కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో ముందుకు సాగుతుంటే ప్రతిపక్ష పార్టీ ఓర్వలేక పత్రికను అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తుందని విమర్శించారు.ఇకనైనా ఇలాంటి చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితావు పలికారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఒన్న తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేసరపు చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తిర్రి సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని మోత్యతండ లో గత కొద్ది రోజులుగా కరెంట్ షాక్ గురై ఎంజిఎం ఆసుపత్రి లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన భూక్యా జయంత్ (8సం) పిల్లవాడి ఎంజిఎం మార్చురి లో భౌతిక దేహానికి పూలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన వ్యక్తి ఆరేపల్లి రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఐనవోలు మండలానికి చెందిన వ్యక్తి చెట్టు మీద నుండి కిందపడి మరణించిన ఇద్దరి మతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన వర్ధన్నపేట వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపీఎస్ అధికారి అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, పార్టీ నాయకులు అనిల్ కుమార్, బానోత్ సింగ్ లాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి 144 సెక్షన్ అమలు
- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు 49 సెంటర్లలో 4239 బాలురు, 3952 బాలికలు, మొత్తం 8191 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. అలాగే ఎక్కడా కూడా మాస్ కపింగ్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సెల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్స్ సౌకర్యం వంటి అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో వెహికల్లో మాత్రమే పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సెంటర్కు ఇద్దరు ఏఎస్ఐలు, ఒక సబ్ సెంట్రీతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఇద్దరు ఆశాలను నియమించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు వచ్చే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. తప్పనిసరిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులు సందేహాల నివృత్తికి 9849761012, 9490556656 కంట్రోల్ రూం నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డీఈఓ రామారావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి కల్యాణానికి తలంబ్రాలు సిద్ధం చేయడం మహా పుణ్యకార్యం



**కోదాడ, మార్చి 14 (నినాదం న్యూస్)**
ఏప్రిల్ 17న భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా... మన కోదాడ పట్టణంలోని గుంటి రంగనాథ స్వామి ఆలయం లో తలంబ్రాలు తయారుచేసి స్వామివారికి పంపించడం ఎంతో పుణ్య కార్యమని కోదాడ మహిళా నాయకురాలు నూనె సులోచన అన్నారు. మహాలక్ష్మి సేవా కమిటీ ఫౌండర్ రామక్కెట్టి కృష్ణవేణి ఆధ్వర్యంలో గురువారం భద్రాచల రాముల వారి కళ్యాణం కోసం మహిళలతో కలిసి తలంబ్రాలను సిద్ధం చేసే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లీశ్వరి, దేవి, నీరజ, సైదమ్మ, రామ తులసి, నిర్మల, కల్పన ,వెంకాయమ్మ, బండి సావిత్రి స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్



**కేసముద్రం, మార్చి 14 (నినాదం న్యూస్)**
కేసముద్రం మండల అమీనపురం గ్రామంలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్. వారితో పాటు ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నేతాజీ మండల కాంగ్రెస్ నాయకులు చిదరాల వసంతరావు,తదితరులు పాల్గొన్నారు.


## దడవాయిల సంఘం అధ్యక్ష- కార్యదర్శులుగా మంగిలాల్, కృష్ణ



**కేసముద్రం, మార్చి 14 (నినాదం న్యూస్)**
కేసముద్రం వ్యవసాయ మార్కెట్ దదవాయి కమిటీ నూతన కార్యవర్గము స్థానిక వ్యవసాయ మార్కెట్ దడవాయి ఆఫీస్ లో దడవాయి సంఘ సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఆంగోత్ మంగిలాల్, ఉపాధ్యక్షులుగా కొడారి నాగేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి కృష్ణ, సహాయ కార్యదర్శి గా బట్టు సుధాకర్, కోశాధికారిగా బేతి రాజు, సహాయ కోశాధికారిగా గా సింగిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు యం. అరుణ్ కుమార్ యస్. హరీశ్ కే.మధుకర్, కే.రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## పరిశ్రమలకు పరిపాలన అనుమతులను మంజూరు చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమలకు పరిపాలన అనుమతులు సకాలంలో మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పరిశ్రమల శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలో టీఎస్ ఐపాస్ ద్వారా నూతన పరిశ్రమల ఏర్పాటుకు ఐదు దరఖాస్తులు రాగా వాటిని పరిశీలించి సంబంధిత శాఖల వారీగా పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. టీ ప్రైడ్ పథకము ద్వారా దరఖాస్తు చేసుకున్న 21మంది ఎస్టి, 4ఎస్సీ మొత్తం 25మంది లబ్ధిదారులకు సుమారు 70లక్షల రూపాయల సబ్సిడీని మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో పరిశ్రమలకు దరఖాస్తు చేసుకున్న వాటిని టిఎస్ ఐ పాస్, టీ ప్రైడ్ పథకం లబ్ధిదారులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సకాలంలో అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం ఇండస్ట్రీస్ సత్యనారాయణ, ఎస్పీడీసీఎల్ ఎస్సీ నరేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఆర్టీవో మనోహర్, ఫ్యాక్టరీస్ ట్రైబల్ వెల్ఫేర్ తదితర డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

## పర్వతగిరి మండలంలో పలు రోడ్లను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో పర్వతగిరి నుంచి సోమారం రోడ్ 1 కోటి 80 లక్షలు రూపాయల వ్యయంతో సి సి రోడ్ల పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి, మండల పరిధిలోని చింత నెక్కొండ గ్రామంలో 3 లక్షల రూపాయలతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసి, 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సోమారం గ్రామ పంచాయతి భవన శంకుస్థాపన, దౌలత్ నగర్ గ్రామం లో 18లక్షల రూపాయల వయ్యంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (%ూఎజ%) భవనాన్ని ప్రారంభించి, ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి వారికి మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, విద్యుత్, నీళ్ల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తా అని తెలియజేసి, కల్లెడ గ్రామంలో 5లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, భాస్కర్ నాయక్, అనిల్ రావు, మండల, గ్రామ స్థాయి నాయకులు, వివధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

- 468 మంది గైర్హాజర్

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారంతో ముగిసాయి. రెండవ సంవత్సరం గణక శాస్త్రం, రసాయన శాస్త్రం పరీక్షలతో ప్రధానమైన ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి. మరో రెండు రోజులు బ్రిడ్జ్ కోర్సు సబ్జెక్ట్ ల పరీక్షలు జరగాల్సి ఉన్నాయి. గురువారం జరిగిన పరీక్షల్లో 468 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్ హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ తెలిపారు. జిల్లాలో జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను ఇంటర్ బోర్డ్ స్క్వాడ్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ ల ఆధ్వర్యంలో 51 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 36 మంది విద్యార్థుల పై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ లకు కార్పొరేషన్ ప్రకటించిన సందర్భం లో నిజామాబాద్ నగర, జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కరాటే రమేష్ , రేవతి ముదిరాజ్, సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ టపాసులు కలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ యూత్ ప్రెసిడెంట్ యేంద్ర కిరణ్ కుమార్ ముదిరాజ్, యూత్ సభ్యులు పేంచాల మహేష్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ నగర ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హన్మకొండ 57 వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. హన్మకొండ 57వ డివిజన్ లో గాంధీ నగర్ నుండి అశోక కాలనీ వరకు 7 లక్షల నిధులతో సిసి రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుబడిందని, కేవలం ప్రచారా ఆర్భాటాలకె తప్పా అభివృద్ధి జరగలేదని అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ యే అని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్ యాదవ్, కార్పొరేటర్ నల్ల స్వరూప సుధాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, సీనియర్ నాయకులు మండల సమ్మయ్య, కాలనీ వాసులు, తదితురలు పాల్గొన్నారు.

# ప్రజల్లో విశ్వాసం కల్పించేలా అధికారులు పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్సు నందలాల్ పవర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
ప్రజాస్వామ్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించేలా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వర్తించాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో పార్లమెంటు ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తితో కలిసి నోడల్ అధికారులు, సెక్టరియల్ అధికారులు, ఎస్.ఎస్.టి/ఎఫ్.ఎస్.టి బృందాలు, పోలీస్ అధికారులు తదితర ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణ బాధ్యతలపై అవగాహనా, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమవళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లోకి వస్తుందని, నోడల్ అధికారులతో పాటు ప్రతి ఒక్క సిబ్బంది వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలనీ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పని చేసే సిబ్బంది తెలిసి తెలియక చేసే తప్పులకు సైతం అవకాశం ఇవ్వకూడదని చెప్పారు. అందరూ భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) నిబంధనలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పని చేయాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే తొలి 24, 48, 72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో నోడల్ అధికారికి సంబంధించిన విధులు వారి బాధ్యతలను వివరిస్తూ ప్రొజెక్టర్‌పై చూపిస్తూ అవగాహన కల్పించారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. అధికారులంతా సమన్వయం చేసుకొని ఎన్నికల విధులు నిర్వహించాలని, అప్పుడే సమస్యలు రాకుండా చేయవచ్చని చెప్పారు. ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కుపై స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సీ విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, పోస్టల్ బ్యాలెట్ అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. నోడల్ అధికారులు వారి విధులు జగ్రత్తగా నిర్వహించాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఈవీఎంల తరలింపు, అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టర్ అధికారులకు వాహనాల కేటాయింపు, పోలింగ్ సిబ్బందికి కావల్సిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. జీపీఎస్ ట్రాకింగ్ మానిటరింగ్ వాహనాలు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. షెడ్యూల్ వెలువడిన తర్వాత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ వాహనాలను వ్యక్తిగత, రాజకీయ సంబంధిత పనులకు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు రాజకీయ నాయకులను కలవడం కానీ, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం కానీ చేయవద్దనీ అది ఎన్నికల ప్రవర్తన నియమావళి పరిధిలోకి వస్తుందన్నారు. ఎన్నికల క్యాంపెయిన్, రాజకీయ సమావేశాలను ఎస్.ఎస్. టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా వీడియో తీయించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోని ఏ అభివృద్ధి పనులను మొదలు పెట్టడానికి వీల్లేదని సూచించారు. నోడల్ అధికారులందరినీ జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని, ఎన్నికల సంబంధిత కార్యకలాపాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసు కోవాలన్నారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించడం, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే చాలా తీవ్రంగా పరిగణించబడుతుందని, అమలులో ఉన్న ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తప్పు చేసిన




అధికారులపై చర్యలు తీసుకోబడుతుందన్నారు. ఎన్నికల్లో భాగంగా పౌరుల నుంచి మొబైల్ యాప్ ద్వారా కానీ, ఇతర మాధ్యమాల ద్వారా కానీ వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి, చర్యలు తీసుకొని రిపోర్టు సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులందరికీ సీ విజిల్, ఈ ఎస్ఎంఎస్, ఎన్ కోర్ అప్లికేషన్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ అంశంలో పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా బెల్టు షాపుల విషయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. బైండోవర్ కేసుల అంశంలో అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్క పోలీసు అధికారి ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా, జాగ్రత్తగా పని చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, డీఎఫ్వో నవీన్, ఆర్డీవో పద్మావతి, డీఎస్పీ వెంకటేశ్వర్, అందరు నోడల్ అధికారులు, సెక్టర్ అధికారులు,ఫ్లైయింగ్ సర్వేవలెన్స్, విజిలన్స్,వీడియో బృందాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి

- మంత్రికి వినతి పత్రం అందజేసిన
- స్థానిక బొగ్గు గనుల కార్మికులు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను స్థానికంగా ఉపరితల బొగ్గు గనుల్లో విధులు నిర్వహించే కార్మికులు కేసారపు సురేందర్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూ ఉపరితల బొగ్గు గనులను సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధీనంలో నిర్వహించే ఉపరితల బొగ్గు గనుల్లో కార్మికులకు రోజు వారి మాస్టర్ కు 2000 నుండి 3000 వరకు వేతనం చెల్లిస్తుంటే స్థానికంగా ఏఎన్నార్ కంపెనీలో పని చేస్తున్న ఆపరేటర్లకు రోజు మాస్టారు అనగా ఎనిమిది గంటల పనికి 750 వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని దానివల్ల అందులో విధులు నిర్వహిస్తున్న కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారు అని అన్నారు. తెలంగాణ కి అనుకోని ఉన్న సరిహద్దు రాష్ట్రలలో రోజు వారి వేతనం 1500 చెల్లిస్తున్నారు మన రాష్ట్రంలో మాత్రం సగానికి సగం వేతనం చెల్లిస్తున్నారు అలాగే వర్కమాన్ జీతం తెలంగాణలో 480 రూపాయలు మాత్రమే చెల్లెస్తున్నారు.అలాగే ఉద్యమ సమయంలో, మైనింగ్ ఓపెనింగ్ సమయంలో చెప్పినట్టు స్థానికులకి మాత్రమే ఉద్యోగం ఆవకాశాలు



కలిపించాలి.సమాన పనికి సమాన వేతనం అనే చట్టం జీవో 22 ప్రకాకరం టెండర్ వేశారు,జిఓ22 ప్రకారం శాలరీ ఇస్తా అని ఒప్పుకున్నారు కానీ దానిని అధికారులు పట్టించుకోవడంలేదని ,గనులల నుంచి వచ్చే దుమ్ము ధూళి ద్వారా అనారోగ్యానికి గురి అయిన పట్టించుకునే నాథుడే లేడు ఎవరికి వారే ప్రయివేటు వైద్యశాల వేల రూపాయలు వెచ్చించి వైద్యం చేయించుకోవాల్సి వస్తుందని ఇకనైనా మా సమాన పనికి సమాన వేతనం కల్పించి,పని భద్రత కల్పించి, మెడికల్ రీయింబర్స్మెంట్స్, జీతాల పెంచాలని మంత్రికి విన్నవించారు. కార్యక్రమంలో మెడ అశోక్, రవికిరణ్, జె. ప్రశాంత్, బూడిద నరేష్, బూర్ల రాజు,విష్ణు వర్ధన్,ఇందారపు వెంకటేష్,తరుణ్, రాకేష్, భుమయ్య,కుమార్, మేనం నరేష్, అనసూరి చంద్రమౌలి మరియు సుమారు 50 మంది మంది ప్రైవేట్ కాంట్రాక్టు ఉద్యోగాలు పాల్గొన్నారు.

## హరూన్‌ఖాన్‌ను సన్మానించిన మాజీ డిప్యూటీ మేయర్



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ గా నియమితులైన హరూన్ ఖాన్ ను మాజీ డిప్యూటీ మేయర్ ఫహీం సన్మానించారు. గురువారం కాంగ్రెస్ నాయకులు, మాజీ డిప్యూటీ మేయర్ ఫహీం తన నివాసంలో హరూన్ ఖాన్ ను శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. హరూన్ ఖాన్ కు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ గా నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. సన్మానం చేసిన వారిలో కార్పొరేటర్ ఖుద్దూస్, మాజీ కార్పొరేటర్ ముసేఫ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశ్వక్ హైమద్ అలియాస్ పాపా, డబ్ల్యూ జే సైకిల్ టెక్సి యజమాని ఖలీం తదితరులున్నారు.

## మంత్రిని సన్మానించిన ఆర్యవైశ్య సంఘం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మండల ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ సభ్యులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉన్నత సామాజిక వర్గం అని చెప్పబడే ఆర్యవైశ్యుల్లో కూడా పేదవారు ఉన్నారని గుర్తించి, వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని, కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన ప్రభుత్వ పెద్దలు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు కుక్కడపు అశోక్,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు,కొయ్యూరు మాజీ ఉపసర్పంచ్ మమత, బెజగం సతీష్,వొళ్ళాల నాగరాజు, వొళ్ళాల రమేష్,రేపాల రాము, రేపాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షల విలువైన నిషేధిత డ్రగ్స్ పట్టివేత




**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో 20 లక్షల నిషేధిత డ్రగ్స్ ను అబ్కారీ శాఖ అధికారులు పట్టుకున్నారు. గురువారం నిజామాబాద్ డివిజన్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి పట్టణంలోనే ఇంటర్నేషనల్ హెూటల్ వద్ద నిజామాబాద్ డివిజన్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు వాహనాల తనికి నిర్వహించారు. తనిఖీ సమయంలో టీ ఎస్ 08 జే వై 0025 వాగనార్ కారులో అనుమానాస్పదంగా ఉన్న ఒక వ్యక్తి ని తనికి చేయగా ఆవ్యక్తి బ్యాగ్ లో 2 కేజీ ల ఆల్ఫ్రాజోలం అనే మాదకద్రవ్యం లభించింది. సదరు వ్యక్తిని విచారించగా రాజస్థాన్ రాష్టంలోని నాగౌర్ జిల్లా లాడ్ను గ్రామవాసి భవాని సింగ్ గా గుర్తించారు. ఆల్ప్రజోలం ను కల్తీ కల్లు తయారీకై వాడటం జరుగుతుంది. దీనిని రాజస్థాన్ లోని ముఖేష్ సింగ్ నుంచి తీసుకుని వచ్చి హైదరాబాద్ కుకట్ పల్లికి చెందిన సుదర్శన్ కు అమ్మడం జరుగుతుందని తెలిపారు. కారు తనిఖీ సమయంలో సుదర్శన్ కారు (టీ ఎస్ 08 జే వై 0025 ) వదలి పరారీ కావడం జరిగింది. అతనికి చెందిన వాగానార్ కారు ను, 20 లక్షల వరకు విలువ గల 2 కీలో ల ఆల్ఫాగా జోలం మాదక ద్రవ్యం ను స్వాధీనం చేసుకోవడమైనదని నిజామాబాద్ డివిజన్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి తెలిపినారు. మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం( ఎన్ డి పి ఎస్ యాక్ట్ ) 1985 ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి కార్యాచరణ నిమిత్తము ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ కామారెడ్డి లో అప్పచెప్పరు .ఇట్టి దాడుల్లో నిజామాబాద్ ప్రొహిబిషన్ ఎన్ఫోర్సుమెంటు అధికారులు డి. చంద్రభాను నాయక్ ( సహాయక ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సూపింటెండెంట్ ) ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్లు లు పి. స్వప్న, ఎ.వెంకటేష్, ఏస్ ఐ లు యం. విక్రమ్ కుమార్ , టి. నర్సింహ చారి సిబ్బంది రాజన్న, హమీద్, ఉత్తమం, శివ, విష్ణు, అవినాష్, గంగారాం, లక్ష్మన్ పాల్గొన్నారు. నిషేధిత డ్రగ్స్ ను పట్టుకున్న అధికారులను సిబ్బందిని డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి అభినందించారు.

# దళిత, బహుజన ఉద్యమ ద్రోహి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మేకల సుమన్ డిమాండ్

**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)**
వరంగల్ జిల్లా ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహారాజు మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని,గురువారం వరంగల్ జిల్లా కేంద్రంలో ప్రెస్ మీట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మేకల సుమన్ మాట్లాడుతూ బహుజన ద్రోహి, బహుజనుల ఆత్మగౌరవాన్ని కెసిఆర్ పాదాల దగ్గర ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన ముసుగులో తన తమ్ముడికి, చెల్లెకు, బావకు, ఎమ్మెల్యే టికెట్లు ఇప్పించుకొని, ఆర్థికంగా బలపడి వేలకోట్ల రూపాయలు సంపాదించుకొని, విఆర్ఎస్ తీసుకున్నానే త్యాగం అనే పేరు చెబుతూ బహుజనుల మోసం చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఖబర్దార్ అని హెచ్చరించారు. బహుజనుల ద్రోహివి, నువ్వు ఏ రోజు కూడా కాన్సిరాం సిద్ధాంతం పది నిమిషాలు మాట్లాడ లేనోడివి, నువ్వు ఆర్ఎస్ పి, అంటే బిఎస్ పి అని, డిఎస్పి అంటే ఆర్ఎస్ పి అని వ్యక్తిగతంగా క్రియేట్ చేసుకుని ఒక అంబేద్కర్ గురించి మాట్లాడకుండా, కాన్సిరాం సిద్ధాంతం గురించి మాట్లాడకుండా, సావు మహారాజ్ పెరియర్ రామస్వామి మహనీయుల ఆలోచన స్ఫూర్తిని బోధించకుండా, వ్యక్తిగత స్వార్థం కోసం బహుజన సమాజ్ పార్టీని వాడుకుంటూ, బహుజనుల మోసం చేసినటువంటి ఒక దొంగవి, ఓ దగుల్బాసి వ్యక్తికి నువ్వు, నీలాంటి వ్యక్తిని తెలంగాణ రాష్ట్ర రాజకీయాలనుంచి బహిష్కరిస్తున్నా%శీ%. బహుజనుల పేరుతో రాజకీయాలు చేసే నిన్ను ఆరు అడుగుల పాతర తీసి, బొంద పెడతా%శీ%, మేము మా నాయకుడిని విశాదర మహారాజు ని అనుచిత వ్యాఖ్యలను 48 గంటల్లోపు క్షమాపణ చెప్పి, ఆ మాటలు వెనక్కి తీసుకోకపోతే నువ్వు ఏ నియోజకవర్గంలో పోటీ చేసిన నిన్ను ఓడించడమే ధర్మ సమాజ్ పార్టీ ప్రధాన కర్తవ్యంగా, మేము ధర్మ సమాజ పార్టీ నాయకులుగా, ప్రవీణ్ కుమార్ ఒక ఆత్మగౌరవం లేని వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇకనైనా తెలంగాణలో ఉన్న బహుజనులు అంత



మేలుకొని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను బహుజనుల ముసుగులో వచ్చే దొంగని బహిష్కరించాల్సిందిగా వరంగల్ జిల్లా కమిటీ తరఫునుండి వరంగల్ జిల్లా కమిటీ నుండి హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్, వరంగల్ జిల్లా నాయకులు రవి, సునీల్, శ్రావణ్, పూర్ణ చందర్, శ్రీనివాస్ మల్లికార్జున్, శివకృష్ణ బాబు, డిఎస్ పి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన అభివృద్ధి ప్రదాతను గెలిపించండి

- కేసీఆర్ సభను విజయవంతం చేసిన ప్రజానీకానికి ధన్యవాదాలు
- బండి సంజయ్ నీకు ఒకరు స్క్రిప్ట్ రాసిస్తే గాని మాట్లాడటం రాదు
- ఎన్నికలు వస్తేనే నీకు ప్రజలు గుర్తొస్తారు
- కొత్తపల్లి మనోహరబాద్ వరకు రైల్వేలైన్ తెచ్చింది వినోద్ కుమార్
- పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు బోయినిపల్లి వినోద్ కుమార్
- మాజీ సివిల్ సప్లై చైర్మన్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్, మార్చి 14 (నినాదం న్యూస్)**
కరీంనగర్ కదనభేరి సభకు లక్షలాదిగా తరలివచ్చిన జనాన్ని చూసి బండి సంజయ్ కి దిమ్మతిరిగి మతిలేని మాటలు మాట్లాడుతున్నావు అని గురువారం రోజు తారక్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. ఈ సందర్భంగా రవీందర్ సింగ్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ కధన బేరి సభను చూసి ఇటు సంజయ్ కి కాంగ్రెస్ వాళ్ళకి కళ్ళు చేదిరి మతిపోయి, సంజయ్ అవకులు, చేవకులు మాట్లాడుతున్నావ్, వినోద్ కుమార్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమలాపూర్ పాత వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం లోనే వున్నది ఇది నువ్వు తెలుసువాలి, సంజయ్ ఈ ఐదు సంవత్సరాల కాలంలో నువ్వు 7నియోజకవర్గలలో ఒక గుడి లేదా ఒక బడి కట్టించిన దాకలాలు ఉన్నవ అని సూటిగా ప్రశ్నించారు. నువ్వు చేసిన ఈ ఐదు, సంవత్సరాలు,నువ్వు చేసిన అభివృద్ధి మీద బహిరంగ చర్చకు సిద్ధం అని సవాల్ విసిరిన రవీందర్ సింగ్, బిఆర్ఎస్ ప్రభుత్వ అయంలో 33జిల్లాలకు జిల్లాకొకటి ప్రభుత్వ వైద్యశాలలు మంజూరు చేసిన ఘనత బిఆర్ ఎస్ అన్నారు. కేంద్ర లో మీ పార్టీ అధికారం లో వున్నది ఒక వైద్య కళాశాల తెచ్చావా, ఐ ఐ టీ, కూడ తెని ఒక మూర్ఖుడు అని హేద్దేవా చేశారు. వినోద్ కుమార్ ఏం పి కాకపోయినా కరీంనగర్ కు టీటీడి తో మాట్లాడి వెంకటేశ్వర దేవస్థానం మంజురు చేపించి 25కోట్లు తెచ్చిన ఘనత వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ నియోజకవర్గం ప్రజలకు విన్నపం నిజమైన అభివృద్ధి ప్రదాత బోయినపల్లి వినోద్ కుమార్ని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి. బోయినపల్లి వినోద్ కుమార్ పక్క లోకల్ కమలాపూర్ మండలం పాత వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో భాగమే,మీ ప్రధానమంత్రి ఎక్కడి వారు మోడి ఏ రాష్ట్రానికి చెందిన వాడు ఎక్కడ పోటి చేస్తున్నాడు ఎక్కడి గుజరాత్ ఎక్కడి వారణాసి ఎక్కడ ఉత్తరప్రదేశ్ నీ మోడి లోకల అని ప్రశ్నించాడు,బండి సంజయ్ అబద్దాలు చెప్పి ప్రజల మనోభావాలతో ఆడుకుంటూ ఇంకెన్ని రోజులు రాజకీయాలు చేస్తావన్నాడు. సాగు నీళ్ల రైతులు కన్నీరు పెడుతున్న కూడా ఏ ఒక్క రైతునన్నా పరామర్శించావ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగు నీళ్ల ఇవ్వాలని అడిగావా రైతుల భాదలు పట్టించుకోలేదాన్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తప్పదని ఊసరవెల్లి నాటకాలు చేస్తున్నావు అని మండి పడ్డారు. ఈ వేలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, పెండ్యాల మహేష్, పోన్నం అనీల్ గౌడ్, కెమసారం తిరుపతి, జయంత్, రవికాంత్ తదితరాలు పాల్గొన్నారు.

## ఆరె కార్పొరేషన్ ప్రకటించాలని మంత్రి పొన్నంకు వినతి



**జమ్మికుంట, మార్చి 14 (నినాదం న్యూస్)**
ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ, రవాణా శాఖ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆరె సంక్షేమ సంఘం నాయకులు గురువారం కలిశారు. 16 కులాలకు ఇచ్చినట్టుగానే ఆరె కులానికి రాష్ట్ర కార్పొరేషన్ ఏర్పాటుచేసి..తమను కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చేయూత నివ్వాలని వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో 22 జిల్లాలలో 8 లక్షల ఆరె కులస్తులు ఉన్నారని వివరించారు. వారంతా వ్యవసాయ ఆధారిత కుటుంబాలు గా, చిరు వ్యాపారస్తులు గా జీవిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, ప్రధాన కార్యదర్శి బలేరావు మనోహరావు, రాష్ట్ర నాయకులు అధర్ సండే నాగేశ్వరరావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు, డివిజన్ ఇన్ చార్జి ఇంగిలే ప్రభాకర్, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధురాలు మృతి



**జమ్మికుంట, మార్చి 14 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డులో గల హౌసింగ్ బోర్డ్ కాలనీ చెందిన స్వతంత్ర సమరయోధురాలు వెనిశెట్టి వెంకటలక్ష్మి (95) గురువారం ఉదయం మృతి చెందారు. ఆరవ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## మాల మాదిగ కార్పొరేషన్లు ఏర్పాటు హర్షనీయం

- కొరివి అరుణ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు
- దళిత కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం



**కరీంనగర్, మార్చి 14 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేవెళ్ల దళిత డిక్లరేషన్ లోఇచ్చిన హామీని నెరవేరుస్తూ మాల మాదిగలకు ప్రత్యేకమైన కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కోర్టు చౌరస్తాలోని జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేసిన తదుపరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, కొరివి అరుణ్ కుమార్ లు మాట్లాడుతూ,తెరాస ప్రభుత్వం దళిత బంధు పేర్లతో దళితులను మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ మాల, మాదిగల కు రెండు ప్రత్యేకమైన కార్పొరేషన్లను ఏర్పాటు చేసి దళితుల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకుందని తెలిపారు. కార్పొరేషన్ లో ఏర్పాటు ద్వారా దళితుల ఆర్థిక స్వావలంబనకు ఎంతో కృషి చేస్తుందని తద్వారా మాలా మాదిగలు ఆర్థికంగా స్థిరపడడానికి దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆయన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ వెన్న రాజమల్లయ్య, దండి రవీందర్, జీడి రమేష్ ,మీసాల సాయిలు, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, హస్త పురం రమేష్, దన్ను సింగ్, కలువల రామచందర్ ,శివప్రసాద్ , కడమండ్ల మనోజ్, భారి, అస్తపురం తిరుపతి మహేష్ ,కిరణ్ ,సంపత్ , రాజ్ కుమార్, గాజుల రాజకోటి, వెన్నెం రజిత రెడ్డి, స్వప్న, షబానా, కవిత, హస్త పురం తిరుమల, మాలోతు మహాలక్ష్మి, హసీనా, నాగుల సతీష్, పెద్దెల్లి ఆంజనేయులు, ఎస్డి అజ్మత్, సోహెల్ ,శారద, జక్కని బాబు, హనీఫ్ , బషీర్ , నాగుల శివకుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరిన కేంద్ర సాయుధ పోలీసు బలగాలు

- జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌ను కలిసిన ఆఫీసర్లు



**జగిత్యాల, మార్చి 14 (నినాదం న్యూస్)**
రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా సి ఐ ఎస్ ఎఫ్ కంపెనీ కేంద్ర సాయుధ పోలీసు బలగాలు జిల్లాకి చేరాయి. ఈ సందర్భంగా కేంద్ర బలగాల అధికారులు జిల్లా ఎస్పీ ని పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందన్నారు. కేంద్రం సాయుధ బలగాలను క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో, రూట్ బందోబస్త్, స్ట్రాంగ్ రూమ్, కీలకమైన పాయింట్ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుంది అన్నారు. లోకల్ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి గొడవ లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి అధికారి కృషి చేసి ఎన్నికల విజయవంతం చేయాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రత భావాన్ని కలిగించాలని అన్నారు. ఎన్నికల పరంగా మరియు సదుపాయాల పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి జిల్లాలో ఉన్న పోలింగ్ స్టేషన్ వివరాలు, చెక్ పోస్ట్ లు, జిల్లా భౌగోళిక పరిస్థితుల గురించి అధికారులకు ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో అడిషనల్ ఏఆర్ ఎస్పీ భీమ్ రావు, సి ఐ ఎస్ ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సతీష్ కుమార్, ఇన్స్పెక్టర్ సచిన్ పాల్గొన్నారు.

## వైశ్య కార్పొరేషన్ ప్రకటించిన సీఎంకు ధన్యవాదాలు

- ప్రజా పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
- జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షులు లెంకలపల్లి శరత్ కుమార్



**జమ్మికుంట, మార్చి 14 (నినాదం న్యూస్)**
ఆర్యవైశ్యుల చిరకాల స్వప్నం నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డికి వాసవి క్లబ్ జమ్మికుంట అధ్యక్షులు లెంకలపల్లి శరత్ కుమార్ ధన్యావాదాలు తెలిపారు. గురువారం హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో శరత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానం చేసి పుష్ప గుచ్ఛం అందించి వాసవి క్లబ్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. వాసవి క్లబ్ కమిటీ సభ్యుల పక్షాన ధన్యవాదాలు చెప్పారు. ఆర్యవైశ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటానని రేవంత్ పేర్కొన్నట్లు తెలిపారు. గత ప్రభుత్వానికి తాము ఎన్నో సార్లు వినతి పత్రాలు సమర్పించి., ఆందోళనలు చేసినప్పటికీ కార్పొరేషన్ ప్రకటించలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ సమయంలోనే వైశ్యులకు కార్పొరేషన్ ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా రాష్ట్రంలోని వైశ్యులందరూ ఉంటారని శరత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముక్క వేణు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

- కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ పురమళ్ళ శ్రీనివాస్




**కరీంనగర్, మార్చి 14 (నినాదం న్యూస్)**
వాగేశ్వరి మహిళా డిగ్రీ పీజీ కళాశాల కరీంనగర్ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా పతకం శీతకాల శిబిరం రెండవ రోజులో భాగంగా మహాత్మా నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పరిసరాలను స్వచ్ఛ భారత్ లో భాగంగా రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్త ను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తొలగించడం జరిగింది. మానవాళికి ముప్పుగా తయారవుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని గ్రామ ప్రజలు అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ వాలంటీర్స్ ను ఉద్దేంచించి మాట్లాడారు. కష్టపడి చదువుతు, సామాజిక సేవ కార్యక్రమాలు చేయాలి అని సూచించారు. ఇట్టి కార్యక్రమం లో ఎల్ల రెడ్డి ,గవ్వ రాజేందర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి ,గూడ కమలాకర్ ,వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందించి,వాలంటీర్లు చేస్తున్న సేవను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ .రమణ చారి,కో -ఆర్డినేటర్ శ్రీమతి నందగిరి స్వప్న, అధ్యాపకుడు బొద్దుల శ్రవణ్, అధ్యాపకురాలు నిహారిక మరియు అధిక సంఖ్యలో వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో టాటా ఏఐజీ సేవలు

- టాటా ఏఐజీ బ్రాంచ్ ను సందర్శించిన ఉన్నత అధికారులు



**జమ్మికుంట, మార్చి 14 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోని స్థానిక టాటా ఏఐజీ జమ్మికుంట ఎస్ఏ ఆఫీసును అధిపతులు ఇండియా హెడ్ నరేందర్ నాగి, సౌత్ ఇండియన్ హెడ్ ప్రసాద్ శెట్టి గురువారం సందర్శించారు. ఈ సంద్భంగా ఏజెంట్స్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ టాటా ఏఐజీలో మిడిల్ క్లాస్ ప్రజలకు కుడా అందుబాటులో ఉండే విధంగా పాలసీలు ఉన్నాయని చెప్పారు. ప్రతీ ఒక్క కుటుంబానికి పాలసీలు అందించి వారి కుటుంబాలకు అత్యవసర పరిస్థితిలో "వారికి మేమున్నాం" అంటూ టాటా ఏఐజీ పాలసీని అందుబాటులో ఉంచి వారికి ఆర్థిక భరోసా ఇవ్వాలని కోరారు. అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం చేయడానికి ఎవరూ ముందుకు రారని పేర్కొన్నారు. కనీసం ఒక ఫ్యామిలి కి 15 వేల నుండి 25 వేల వరకు ఉండే ప్రీమియంతో సంవత్సరనికి 20 లక్షల వరకు సహాయం అందుతుందని వివరించారు. సౌత్ ఇండియన్ హెడ్ ప్రసాద్ శెట్టి మాట్లాడుతూ ప్రతీ గ్రామీణ ప్రాంతానికి టాటా ఏఐజీని విస్తరించి ప్రతీ సామాన్య కుటుంబానికి అందుబాటులోకి తేవాలని సూచించారు. తద్వారా కుటుంబానికి ఆర్థిక రక్షణ తో పాటు ఏజెంట్స్ కు స్వయం ఉపాధి కలుగుతుందని వెల్లడించారు. ప్రతీ గ్రామంలో ఇదే విధంగా ప్రాంతీయ ఆఫీస్ ప్రారంభించే విధంగా ఏజెంట్స్ తమ వ్యాపారాన్ని విస్తరించాలని సూచించారు. ఈ సందర్భంగా అధిపతులను జమ్మికుంట ఎస్ఏ బ్రాంచ్ హెడ్ శ్రీ గందె దేవర్షిని ప్రవీణ్ కుమార్, ఏజెంట్స్ ఘనంగా సన్మానించారు. ఈ ఆఫీస్ ను 15 రోజుల కిందట ఏపీ, తెలంగాణ హెడ్ రామకృష్ణ రెడ్డి, జోన్ క్లస్టర్ హెడ్ వివేకానంద ప్రారంభించిన సంగతి అందరికీ విదితమే. కార్యక్రమంలో ఏపీ, తెలంగాణ హెడ్ రామకృష్ణ రెడ్డి , క్లస్టర్ హెడ్ వివేకానంద, వరంగల్ బ్రాంచ్ మేనేజర్ చందా రాము, జమ్మికుంట ఎస్ఏ బ్రాంచ్ హెడ్ గందె ప్రవీణ్ కుమార్, ఏజెంట్స్ పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చేరండి

- డిగ్రీ కాలేజీ అధ్యాపకుల అడ్మిషన్ల ప్రచారం



**జమ్మికుంట, మార్చి 14 (నినాదం న్యూస్)**
ఇంటర్మీడియట్ పరీక్షలు రాసిన విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట అధ్యాపకులు కరపత్రాలు ద్వారా అడ్మిషన్ల ప్రచారం చేశారు. గురువారం అధ్యాపకులు విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేసి వారితో మాట్లాడారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంటలో అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించిన అధ్యాపకులు కళాశాలలో ఉన్నందున ఈ కళాశాలలో చేరి మీ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. కళాశాలలోని టీఎస్ కేసీ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. కళాశాలలో బిఏ హెచ్ ఇ పి, బి ఏ ఆఫీస్ మేనేజ్మెంట్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్, బిఎస్సి డైరీ, బిఎస్సి క్రాఫ్ ప్రొడక్షన్, బి ఎస్ సి బి జెడ్ సి, బి ఎస్ సి బి జెడ్ సి ఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కరపత్రాల ద్వారా అడ్మిషన్ల ప్రచారం చేసిన అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజశేఖర్ అభినందించారు. కార్యక్రమంలో దోస్త్ కళాశాల కోఆర్డినేటర్ వి. స్వరూప రాణి, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. శ్రీలత అధ్యాపకులు డాక్టర్ బి. సువర్ణ, డాక్టర్ ఎంబడి రవి, ఎల్ .రవీందర్, పి. శ్రీనివాస్ రెడ్డి, పి. రవి ప్రకాష్, ఎన్. మమత, పి.సుష్మ, కె. సుధాకర్ , ప్రశాంత్, అరుణ్ రాజ్ పాల్గొన్నారు.

# అపోలో రీచ్‌లో అంతర్జాతీయ మూత్రపిండాల దినోత్సవం




**కరీంనగర్, మార్చి 14 (నినాదం న్యూస్)**
ఉత్తర తెలంగాణలో ప్రధాన పట్టణమైన కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల అపోలో రీచ్ హాస్పిటల్, కరీంనగర్ అపోలో హాస్పిటల్ యొక్క అనుబంధ సంస్థలో గురువారం రోజున అంతర్జాతీయ మూత్రపిండాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. వివరాలలోకి వెళితే ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా మార్చి 14 ప్రపంచ మూత్రపిండాల దినంగా గుర్తించడం జరిగినది. దీనిలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా జరిగే వేడుకలతో పాటు అపోలో రీచ్ హాస్పిటల్ లో కూడా కిడ్నీ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు ప్రారంభ దశలో ఉన్న కిడ్నీ వ్యాధులను గుర్తించి సరైన వైద్యం అందించడం తీవ్రమైన కిడ్నీ వ్యాధుల బారిన పడిన రోగులకు అవగాహన సదస్సు వైద్యులచే నిర్వహించడం జరిగినది అంతేకాకుండా ఈ అంతర్జాతీయ మూత్రపిండాల దినోత్సవం సందర్భంగా అన్ని వర్గాల యొక్క ప్రజానీకానికి అందుబాటు ధరలలో అనగా 999 రూపాయల తో వివిధ రకాల సమర్థవంతమైన రక్త, స్కానింగ్ మూత్ర పరీక్షలు అందిస్తూ వారి వారి కిడ్నీ యొక్క ఆరోగ్యాన్ని తెలుసుకొనుటకు అందుబాటు ధరలలోకి తీసుకురావడం జరిగింది. ఇట్టి హెల్త్ ప్యాకేజీ మార్చి 14 2024 నుండి జూలై 31 వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమం సందర్భంగా అపోలో రీచ్ హాస్పిటల్ కరీంనగర్ యాజమాన్యం సౌజన్యంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులైన నిరుపేద రోగులకు జీవనోపాధి కొరకై కుట్టుమిషన్లు వివిధ రకాలైన పౌష్టిక ఆహార పదార్థాలు, మందులు సుమారు 50 మందికి పంపిణీ చేయడం జరిగింది. కిడ్నీ వ్యాధి నిపుణులైన డాక్టర్ కొత్త చాందిని డాక్టర్ ఎస్ సురేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, మనిషి శరీరంలో మూత్రపిండాల యొక్క సరైన పనితీరు ఎంత ప్రాముఖ్యమని ప్రత్యక్షంగా, పరోక్షంగా మూత్రపిండాలు మనిషి లోపల వ్యర్థాలను విసర్జించడమే కాకుండా ఎన్నో జీవక్రియలకు తోడ్పడుతుందని మనిషి యొక్క సంపూర్ణ ఆరోగ్యానికి గుండె, మెదడు, ఊపిరితిత్తులు ఎలా ప్రధానమైన భూమిక పోషిస్తాయో అంతే ఎక్కువ ప్రాధాన్యం మూత్రపిండాలకు కూడా కలదని మారుతున్న జీవనశైలి ప్రభావంతో మధుమేహం రక్త పోటు లాంటి ప్రధాన కారణాల చేత కిడ్నీలలో రాళ్లు తీవ్రమైన ఇన్ఫెక్షన్ల చేత గడిచినా రెండు, మూడు శతాబ్దాల నుంచి మూత్రపిండాల మీద తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుందని సరైన అవగాహన లేక వైద్య పరీక్షలు చేయించుకోక 70శాతం పైబడి మూత్రపిండాలు పాడయ్యే వరకు కూడా నేటి ప్రజానికం గుర్తించలేకపోతున్నారని అప్పటికే జరగాల్సిన తీవ్రమైన అనర్థం జరిగి డయాలసిస్ లాంటి రక్త శుద్ధి ప్రక్రియ మీద ఆధార పడవలసి వస్తుందని, ఇది కొంచెం ఆందోళన కలిగించే విషయముగా వైద్యులు ఊటంకించారు. డాక్టర్ ఎస్ నాగ సతీష్ మాట్లాడుతూ, ప్రపంచ మూత్రపిండాల దినోత్సవం సందర్భంగా అపోలో రీచ్ హాస్పిటల్ యాజమాన్యం ప్రవేశపెడుతున్న నెఫ్రాలజీ యూరాలజీ హెల్త్ ప్యాకేజీని సాధారణ ప్రజానికం రక్త పోటు మరియు మధుమేహ వ్యాధిగ్రస్తులు వివిధ రకాల కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు అత్యంత తక్కువ ధర అనగా 999 రూపాయలను చెల్లించి మార్చి 14 నుండి జూలై 31వ తేదీ వరకు వినియోగించు కోవాల్సిందిగా కోరినారు.

# అవని

తల్లిపాలలో ప్లాస్టిక్ రేణువులు..

## శరీరభాగాలపై తీవ్రప్రభావం..



ప్లాస్టిక్ మన రెగ్యులర్ లైఫ్‌లో ఒక భాగం అయిపోయింది. ఇంటా బయట ఎక్కడైనా ప్లాస్టిక్ వినియోగం తప్పనిసరి అయింది. వాటర్ బాటిల్, టీ కప్, ప్లేట్ ఇలా ఏదైనా ప్లాస్టిక్?తో ముడిపడింది.మనిషి శరీరంపై ప్లాస్టిక్ ప్రభావం అంశంపై చేసిన తాజా పరిశోధనలో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. మన లైఫ్?లో ప్లాస్టిక్ ఒక భాగం అయిందని మనం అనుకుంటున్నాం.. కానీ ప్లాస్టిక్ మన శరీరంలోనే భాగం అయింది. అర్థం కాలేదా? ఈ స్టోరీలోకి రండి. అమెరికా, ఆస్ట్రియా దేశాల తాజా పరిశోధనలో షాక్ అయ్యే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్లాస్టిక్ ఉపయోగం మానవ జాతి మనుగడకు ముప్పులా మారింది. ప్లాస్టిక్?లో ఉండే అత్యంత సూక్ష్మరూపంలో ఉండే ప్లాస్టిక్ రేణువులు గాలిలో చేరుతున్నాయి. ,మనం తీసుకునే డ్రింక్, ఫుడ్ ద్వారా నీరు, ఆహారంలో కలుస్తున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాల రేణువులు గాలి, నీరు, ఆహారం ద్వారా శరీరంలోకి ప్రవేశించి హృదయం, మెదడు, మూత్రపిండాలు, కాలేయం ఇలా శరీరంలోని ప్రతి అవయవంపై దుష్ప్రభావం చూపుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు.అంత కంటే డేంజర్?గా తల్లిపాలలో కూడా ప్లాస్టిక్ రేణువులను గుర్తించారు పరిశోధకులు. తల్లి పాల ద్వారా అప్పుడే పుట్టిన పిల్లలకు ఆహారంగా ప్లాస్టిక్ రేణువులు మారుతున్నాయి అని భయంకర విషయాన్ని గుర్తించారు. దీంతో పాటు మగవారి వీర్య కణాల లోకూడా మైక్రోప్లాస్టిక్ ఆనవాళ్లను గుర్తించారు పరిశోధకులు. దీని ద్వారా సంతానోత్పత్తిపై కూడా ప్లాస్టిక్ ప్రభావం పెద్దగా ఉందని తెలిపారు. తాజా ఫలితాలను బట్టి పురుషుల సంతానోత్పత్తి సామర్థ్యంపై ప్లాస్టిక్ ప్రభావం బాగా ఉందని గుర్తించినట్టు అమెరికా, ఆస్ట్రియా పరిశోధ కులు తెలిపారు. 30 మంది పురుషుల నుంచి సేకరించిన వీర్యకణాలను విశ్లేషించగా.. 11 నమూనాల్లో మైక్రోప్లాస్టిక్?ను గుర్తించినట్టు తెలిపారు. మనం రోజూ వాటర్ తాగే లీటర్ ప్లాస్టిక్ బాటిల్లో 2,40,000 ప్లాస్టిక్ రేణువులు ఉంటాయని అమెరికా శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది.





-భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు..!

-జరిగే పరిణామాలు ఇవే..!! జాగ్రత్త

# మంచి నిద్రను నిర్లక్ష్యం చేస్తున్నారా



మంచి నిద్రను నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్యంగా ఉండటానికి ఒక వయోజన వ్యక్తి రోజుకు ఆరు నుండి ఏడు గంటలు నిద్రపోవాలని వైద్యులు పదేపదే చెబుతారు. కానీ నేటి బిజీ లైఫ్‌లో పని ఒత్తిడి పెరిగిపోయి వినోదానికి సంబంధించినవి ఎన్నో అందుబాటులోకి రావడంతో మనుషులకు నిద్ర కరువైంది.అర్ధరాత్రి వరకు మెలకువగా ఉండడం, మొబైల్‌లో ఎక్కువ సమయం గడపడం వంటి అలవాట్లతో రాత్రిపూట అవసరమైన నిద్రను పొందలేకపోతున్నారు. దీంతో సాధారణ నిద్ర విధానం దారుణంగా క్షీణించింది. క్షీణిస్తున్న నిద్ర విధానం శరీరం, మానసిక ఆరోగ్యం రెండింటిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని అందరూ మర్చిపోతున్నారు.. దీర్ఘకాలం పాటు సరైన నిద్ర లేకపోతే, ఆ వ్యక్తి డిమెన్షియా మొదలైన అనేక రకాల మానసిక సమస్యలకు గురవుతాడు. దీని గురించి మరింతగా తెలుసుకుందాం.

**తక్కువ నిద్ర కారణంగా ఆరోగ్య ప్రమాదాలు పెరుగుతాయి ..**

ఒక అధ్యయనం ప్రకారం, తక్కువ నిద్రపోయే వ్యక్తులు గుండె జబ్బులు, చిత్తవైకల్యం, ఒత్తిడి, ఆందోళన, షుగర్, డిప్రెషన్ వంటి అనేక వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ అధ్యయనంలో పెన్ స్టేట్ యూనివర్శిటీ సుమారు నాలుగు వేల మందిని అధ్యయనం చేసింది. పదేళ్లపాటు సాగిన ఈ అధ్యయనంలో ప్రజల నిద్ర తీరును పరిశీలించారు. దీని కింద, అధ్యయనంలో పాల్గొన్న వ్యక్తుల నిద్ర విధానాలను నాలుగు భాగాలుగా గుర్తించారు. ఇందులో మంచి నిద్ర, వారాంతాల్లో మంచి నిద్ర, కునుకు తీసేవారు, నిద్రలేమి బాధితులు అనేక మంది ఉన్నారు. 7 గంటల కంటే తక్కువ నిద్రపోతే రోగనిరోధక శక్తిని పెంచే ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది. దీంతో రోగనిరోధక రక్షణ బలహీనపడి జలుబు, ఫ్లూ, ఇతర ఇన్ఫెక్షన్‌ల వంటి అనారోగ్యాలు వస్తాయి.

**ఈ వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది ..**

అధ్యయనంలో పాల్గొన్న చాలా మంది వ్యక్తులు తక్కువ నిద్ర, నిద్రలేమిని అనుసరిస్తున్నట్లు అధ్యయనం కనుగొంది. అన్ని నమూనాలు ఆరోగ్యానికి మంచివి అని చెప్పలేము. ఈ అధ్యయనంలో నిద్రలేమి గురించి ఫిర్యాదు చేసిన వ్యక్తులు గుండె జబ్బులు, మధుమేహం, నిరాశ, శారీరక బలహీనత లక్షణాలను చూపించారు. దీనితో పాటు పగటిపూట తరచుగా నిద్రపోయే వ్యక్తులలో మధుమేహం, క్యాన్సర్‌తో పాటు శారీరక బలహీనత వచ్చే ప్రమాదం కనిపించింది. తక్కువ విద్యావంతులు, నిరుద్యోగులు నిద్రలేమితో బాధపడే అవకాశం ఉంది. అయితే పగటిపూట నిద్రపోయే వ్యక్తులు ఏ ద వీ వి ం వ ు ణ చే ని న వా ర ు, వృద్ధులు ఉన్నారు.

**జీవనశైలిలో మెరుగుదల అవసరం..**

సరైన స్లీపింగ్ ప్యాటర్న్‌ను అలవర్చుకోవడానికి, ఒక వ్యక్తి తన జీవనశైలి అలవాట్లను మెరుగుపరచుకోవడం, నిద్ర ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం అని వైద్యులు అంటున్నారు. రెగ్యులర్ వ్యాయామం, తక్కువ మొబైల్ వాడకం, కెఫిన్ తక్కువ తీసుకోవడం వల్ల మీ నిద్ర మెరుగుపడుతుంది.

ఇది మీ మానసిక ఆరోగ్యానికి మాత్రమే కాకుండా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి కూడా చాలా ముఖ్యం అంటున్నారు. నిద్రలేమితో కారణంగా ఎక్కువ ఆహారం తిని అధిక బరువుకు దారి తీస్తుంది. రాత్రి పూట 4 గంటల కంటే తక్కువగా నిద్రపోయినవారిలో 10శాతం కొవ్వులు పెరిగినట్లు అధ్యయనంలో తేలింది.

## మీ కిడ్నీలను జబర్దస్త్‌గా ఉంచే బ్రహ్మాస్త్రాలు ఇవే..

మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీలు ఒకటి.. ఈ ప్రత్యేక అవయవాలు శరీరం లోని మురికిని తొలగించడానికి పనిచేస్తాయి.. అటువంటి పరిస్థితిలో, వాటిని జాగ్రత్తగా చూసు కోవడం చాలా ముఖ్యం.తరచుగా కిడ్నీ ఆరోగ్యం పట్ల ప్రజలు నిర్లక్ష్యంగా ఉంటారు.దీని వల్ల కిడ్నీలో మురికి పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. అటువంటి పరిస్థితిలో కిడ్నీల్లో రాళ్ళు వచ్చే ప్రమాదం ఉంటుంది. కిడ్నీలో టాక్సిన్స్ పేరుకు పోవడం ప్రారంభించిన వెంటనే ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. తద్వారా కిడ్నీల్లోని మురికిని సులభంగా తొలగించుకోవచ్చు.మీరు మీ కిడ్నీలను డిటాక్స్ చేయాలనుకుంటే కొన్ని జ్యూస్ లను తాగొచ్చు.. వీటితో మీ కిడ్నీలను శుభ్రంచేసు కోవచ్చు.. కిడ్నీలను డిటాక్స్ చేయడానికి ఇలా చేయండి..బీట్ రూట్ జ్యూస్: బీట్‌రూట్, నిమ్మరసం, చిన్న అల్లం ముక్కలను కలపండి. వీటని జ్యూస్ గా తయారు చేసుకోండి.. తర్వాత ఈ జ్యూస్‌ని ఉదయాన్నే వడగట్టి తాగడం వల్ల కిడ్నీలోని మురికి తొలగిపోతుంది.పుచ్చకాయ, కర్బూజ రసం: పుచ్చకాయ, క్యారెట్, దోసకాయల రసాన్ని అల్పా హారంగా త్రాగాలి. కిడ్నీలోని మురికిని బయటకు పంపడంలో ఈ జ్యూస్ చాలా సహాయపడు తుంది.ఆరెంజ్ జ్యూస్: మీరు కిడ్నీలను శుభ్రం చేయాలనుకుంటే ఆరెంజ్ జ్యూస్ తయారు చేసి తాగండి. విటమిన్ సి, సిట్రిక్ యాసిడ్ కలిగిన ఈ పండు చాలా మేలు చేస్తుంది. దీన్ని తాగడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం ఆగిపోతుం ది.మీరు మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే, మీ రోజువారీ ఆహారంలో ఈ రసాలను కూడా చేర్చు కోవడం మంచిది. మీకు కిడ్నీ సమస్యలు ఉంటే, మీ ఆహారంలో ఎర్ర ద్రాక్షను చేర్చుకోండి.సాయంత్రం అల్పాహారంగా కొన్ని ఎర్ర ద్రాక్షలను తినడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుం ది. ఇందులో ఉండే రెస్వెరాట్రాల్ సమ్మేళనం కిడ్నీ వాపు మరియు చికాకును తగ్గిస్తుంది.

# మార్కెట్

ముందస్తు పన్ను చెల్లింపుల్లో

## జాగ్రత్తలు మస్ట్



### జరిమానాల నివారణకు లాస్ట్ డేట్ అవే..!

పన్ను చెల్లింపుదారులు జరిమానా విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో జరిమానా బాదుడు నుంచి తప్పించుకోవడానికి కొంత మంది ముందస్తు చెల్లింపులు చేస్తూ ఉంటారు.ముందస్తు పన్ను చెల్లించాలా? వద్దా? అనే నిర్ణయం మీ వార్షిక ఆదాయంతో పాటు పన్ను బాధ్యతపై ఆధారపడి ఉంటుంది. పన్ను చెల్లింపుదారుడు మూల్యం వద్ద మినహాయించబడిన పన్ను (టీడీఎస్) తీసుకున్న తర్వాత ఆర్థిక సంవత్సరానికి వారి వార్షిక పన్ను బిల్లు రూ. 10,000 దాటితే జరిమానా వడ్డీని నివారించడానికి ముందస్తు పన్ను చెల్లించాలి. 1961 ఆదాయపు పన్ను చట్టం ప్రకారం జరిమానాలు పడకుండా ఉండేందుకు వ్యక్తులు తమ ముందస్తు పన్నులను సకాలంలో చెల్లించాలి. సంబంధిత ఆర్థిక సంవత్సరంలో ముందస్తు పన్నును జూన్, సెప్టెంబర్, డిసెంబర్, మార్చిలో నాలుగు సమాన వాయిదాలలో చెల్లించాలి. ఎఫ్‌వై 2023-24 కోసం అడ్వాన్స్ ట్యాక్స్‌నకు సంబంధించిన నాలుగో వాయిదా చెల్లించడానికి గడువు మార్చి 15 2024గా ఉంది. ఈ నేపథ్యంలో ముందస్తు చెల్లింపుదారులు గడువు తేదీలను గుర్తించడం చాలా ముఖ్యంగా కాబట్టి ముందస్తు చెల్లింపుదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఓ సారి తెలుసుకుందాం.

**జూన్ 15**

ముందస్తు చెల్లింపుదారులు అంచనా వేసిన నికర పన్ను బాధ్యతలో 15 శాతం చెల్లించాలి.

**సెప్టెంబరు 15**

ఇప్పటికే చెల్లించిన ఏదైనా ముందస్తు పన్నును మినహాయించి అంచనా వేసిన నికర పన్ను బాధ్యతలో 45 శాతం చెల్లించాలి.

**డిసెంబరు 15**

అంచనా వేసిన నికర పన్ను బాధ్యతలో 75 శాతం చెల్లించాలి.

## మార్కెట్‌ను ఊపేస్తున్న బడ్జెట్ కార్స్?

### తక్కువ ధరకే సూపర్ ఫీచర్లు




మారుతి సుజుకి బ్రెజ్జా సబ్-కాంపాక్ట్ ఎస్‌యూవీ. ఈ కారు 5-స్పీడ్ మాన్యువల్ లేదా 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్‌తో పని చేస్తుంది. మారుతి సుజుకి బ్రెజ్జా మీకు అవసరమైన అన్ని ఫీచర్లతో వస్తుంది.అలాగే భారతీయ ప్రజలకు మరింత ఆకర్షణీయమైన, సరసమైన, దీర్ఘకాలం ఉండే బ్రెజ్జా ప్రారంభ ధర రూ. 8.34 లక్షలు (ఎక్స్-షోరూమ్).మారుతి సుజుకి టొయోటా గ్లాంజా ఇటీవల కాలంలో అత్యంత ప్రజాదరణ పొందింది. ఈ కారు 1.2 ఎల్ కే-సిరీస్ పెట్రోల్ ఇంజన్ ఆధారంగా పని చేస్తుంది. 5-స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీతో వస్తుంది. అలాగే ఈ కారులో సీఎన్‌జీ వెర్షన్ కూడా ఉంటుంది. గ్లాంజా అధునాతన ఫీచర్లతో మంచి డ్రైవింగ్ అనుభూతినిస్తుంది. ఈ కారు ధర రూ. 6.86 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది.హ్యూందాయ్ వెన్యూ భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న సబ్-కాంపాక్ట్ ఎస్‌యూవీల్లో ఒకటి. ఇది బహుళ ఇంజన్, ట్రాన్స్ మిషన్ ఎంపికలతో వస్తుంది. ఈ కారు 6 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్ ఆధారంగా పని చేస్తుంది. ఈ కారు మంచి డ్రైవింగ్ అనుభూతినిస్తుంది. ఈ కారు శక్తి, టార్క్‌కు మారుపేరుగా నిలిచింది. హ్యూందాయ్ వెన్యూ డీజిల్ ప్రారంభ ధర రూ. 10.70 లక్షలుగా ఉంది.హెరీండా సిటీ ఐ-వీ టెక్‌ఇంజిన్ ద్వారా పని చేస్తుంది. ఈ కారు 6 స్పీడ్ మాన్యువల్ లేదా సీవీటీకు అనుసంధానంగా పని చేస్తుంది. ఈ సెగ్మెంట్లోని అత్యంత సౌకర్యవంతమైన, అత్యుత్తమ హ్యాండ్లింగ్ కార్లలో సిటీ కూడా ఒకటి. హెూండా సిటీ ప్రారంభ ధర రూ. 11.74 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది.హెరీండా ఎలివేట్ గతేడాది ప్రారంభించారు. ఈ ఎస్‌యూవీలో అధునాతన ఫీచర్లు ఆకట్టుకుంటాయి. ఈ కారు 6 స్పీడ్ మాన్యువల్ లేదా సీవీటీ ఆదారంగా పని చేస్తుంది. 1.5 ఎల్ ఐ-వీటీఈసీ పెట్రోల్ ఇంజన్‌తో పని చేస్తుంది. హెరీండా ఎలివేట్ ప్రారంభ ధర రూ. 11.57 లక్షలు (ఎక్స్-షోరూమ్).

## క్రిప్టో కరెన్సీపై పన్ను బాదుడు షురూ..




క్రిప్టోకరెన్సీ అనేది డిజిటల్ కరెన్సీ అనే విషయం అందరికీ తెలిసిందే ఇది ఎన్‌క్రిప్షన్ అల్గారిథమ్‌లను ఉపయోగించి సృష్టించిన చెల్లింపునకు సంబంధించిన ప్రత్యామ్నాయ రూపంగా ఉంటుంది.2022 యూనియన్ బడ్జెట్‌లో ప్రభుత్వం అధికారికంగా క్రిప్టో ఆస్తులతో సహా డిజిటల్ ఆస్తులను వర్చువల్ డిజిటల్ ఆస్తులుగా వర్గీకరించింది. క్రిప్టో మరియు ఎన్ఎఫ్‌టీలు (నాన్-ఫంగబుల్ టోకెన్లు) వంటి వర్చువల్ డిజిటల్ ఆస్తుల బదిలీ ద్వారా వచ్చే ఆదాయం 30 శాతం ఫ్లాట్ రేటుతో పన్ను విధిస్తారని చాలా మందికి తెలియదు. పన్ను రేటు అయితే కేవలం 30 శాతానికి పరిమితం కాదని నిపుణులు సూచిస్తున్నారు. ఇతర ఛార్జీలు కూడా ఇందులో ఉంటాయని వివరిస్తున్నారు. ఉదాహరణకు మీరు క్రిప్టోకరెన్సీ మొత్తాన్ని విక్రయించడం ద్వారా రూ. 1,000 లాభాన్ని ఆర్జిస్తే ఆపై 30 శాతం పన్ను తగ్గింపును పోస్ట్ చేస్తే మీకు పూర్తిగా రూ. 700 లభించదు. మీరు మీకు లభించిన లాభంపై 4 శాతం సెస్ ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. అయితే రాబడికు సంబంధించిన టీడీఎస్ 1 శాతం పన్ను తీసేయాల్సి ఉంటుంది. ఇది మొత్తం పన్ను రేటును చేస్తుంది. అంటే మన రాబడిపై 35 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో క్రిప్టో కరెన్సీపై వచ్చే రాబడికి ఎంత శాతం పన్ను చెల్లించాలో? ఓ సారి తెలుసుకుందాం.

మీరు క్రిప్టో ఎక్స్ఛేంజ్‌లో రూ. 1,00,000 విలువైన షేర్లను విక్రయించారని అనుకుందాం. వివిధ సంస్థలు డిజిటల్ కరెన్సీలలో కొనుగోలు చేయడంతో పాటు విక్రయించడానికి క్రిప్టోకరెన్సీ మార్పిడి చేయడానికి పెట్టుబడి దారులకు సహాయపడుతుంది. ఈ షేర్ల విక్రయం ద్వారా మీరు రూ. 50,000 లాభం పొందారని అనుకుంటే ఇప్పుడు రూ.50,000 బదులు రూ.32,500 మాత్రమే మీ ఖాతాలో జమ అవుతుంది. అంటే రూ.50,000 లాభంపై 1 శాతం టీడీఎస్, ఫ్లాట్ రేట్ 30 శాతం పన్ను, 4 శాతం సెస్ చార్జీ విధిస్తారు. ఇప్పుడు లాభాలపై మీ మొత్తం పన్ను రేటు 35 శాతం అవుతుంది అంటే మీరు రూ. 50,000 లాభంపై రూ. 17,500 పన్ను చెల్లించాలి.ఇటీ న్యూ ఢిల్లీకి చెందిన ఓ టెక్నాలజీ పాలసీ థింక్ ట్యాంక్ టీడీఎస్‌లో క్రిప్టో పన్ను విధానా నికి సంబంధించి 1 శాతం పన్ను మినహాయించే ప్రతిపాదనతో ముందుకు వచ్చింది. క్రిప్టోకరెన్సీపై టీడీఎస్ పన్నును 0.01 శాతానికి తగ్గించాలని టెక్నాలజీ పాలసీ థింక్ ట్యాంక్ ప్రతిపాదించింది.

పన్ను పోటు నుంచి

## తప్పించుకోవాలా?

మార్చి నెల వచ్చిందంటే పన్ను చెల్లింపుదారులంతా పన్ను పొదుపు గురించి ఆలోచిస్తూ ఉంటారు. పన్ను పొదుపు వ్యూహాల సంక్లిష్టతలను నావిగేట్ చేయడానికి అందుబాటులో ఉన్న తగ్గింపులు, మినహాయింపుల పట్ల శ్రద్ధ, అవగాహన అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు.సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడం వల్ల పన్ను బాధ్యతలను గణనీయంగా తగ్గించవచ్చు. అలాగే ఆర్థిక ప్రణాళికను ఆప్టిమైజ్ చేయవచ్చు. ఈ ఆపదలను గురించి తెలుసుకోవడం ద్వారా మీరు అన్ని మినహాయింపులు, ప్రయోజనాలను క్లెయిమ్ చేసుకోవచ్చు. పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్, ఈపీఎఫ్ వంటి మార్గాల్లోపెట్టుబడులకు తగ్గింపులను అందించే సెక్షన్ 80 సీ వంటి ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను చెల్లింపుదారులకు వివిధ నిబంధనలకు ప్రాప్యత ఉంది. అయితే, ఈ మార్గాలను పట్టించుకోకపోవడం లేదా వాటి సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకోవడంలో విఫలమవడం వల్ల పన్ను ఆదా చేయడంలో విఫలమవుతూ ఉంటారు. కాబట్టి పన్ను పొదుపు చేయాలంటే నివారించాల్సిన తప్పులు గురించి ఓ సారి తెలుసుకుందాం.

**తగ్గింపులు**

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), ఈక్విటీ లింక్డ్ సేవింగ్ స్కీమ్‌లు (ఈఎల్ఎస్ఎస్), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్‌సీ), ఉద్యోగి వంటి పన్ను ఆదా పెట్టుబడులకు అనేక మార్గాలను అందించే ఆదాయపు పన్ను చట్టంలోని 80సీ వంటి సెక్షన్‌లను విస్మరించడం చాలా తప్పని నిపుణులు పేర్కొంటున్నారు. వీటిల్లో పెట్టుబడి పెడితే వచ్చే రాబడిపై గరిష్ట పరిమితి (ప్రస్తుతం సంవత్సరానికి రూ. 1.5 లక్షలు) వరకు ఈ తగ్గింపుల ప్రయోజనాన్ని పొందవచ్చు.

**ఇంటి అద్దె అలవెన్స్**

మీరు మీ జీతంలో భాగంగా హెచ్‌ఆర్ఏ వస్తుంటే మీరు కొన్ని షరతులకు లోబడి చెల్లించిన అద్దెపై మినహాయింపును క్లెయిమ్ చేయవచ్చు. అద్దె రసీదులను సమర్పించడంలో లేదా మీ యజమానికి సరైన డాక్యుమెంటేషన్ అందించడంలో విఫలమైతే, ఈ విలువైన పన్ను ఆదా అవకాశాన్ని కోల్పోవచ్చు.

**ఆరోగ్య బీమా ప్రీమియంలు**

స్వీయ, జీవిత భాగస్వామి, పిల్లలు, తల్లిదండ్రుల కోసం ఆరోగ్య బీమా పాలసీలకు చెల్లించే ప్రీమియంలు సెక్షన్ 80డీ కింద మినహాయింపు పొందవచ్చు. ఈ తగ్గింపును పొందకపోతే అధిక పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు ఈ సెక్షన్ కింద అధిక తగ్గింపులకు అర్హత ఉంటుంది.

**నేషనల్ పెన్షన్ సిస్టమ్**

ఎన్‌పీఎస్‌కు చేసిన విరాళాలు సెక్షన్ 80 సీ కింద అందుబాటులో ఉన్న పరిమితికి మించి సెక్షన్ 80సీసీడీ(1బి) కింద పన్ను మినహాయింపునకు అర్హత ఉంటుంది. ఈ అదనపు మినహాయింపును పొందకపోవడం వల్ల పన్ను ఆదాతో పాటు విలువైన పదవీ విరమణ ప్రణాళిక అవకాశాన్ని కోల్పోవచ్చు.

**పన్ను ప్రణాళిక**

పన్ను చెల్లింపు విషయంలో వాయిదా అనేది అనేక ఆర్థిక ఇబ్బందులను తీసుకొస్తుంది. పన్ను ఆదా కోసం పెట్టుబడి పెట్టడానికి మార్చి వరకు వేచి ఉండకూడదు. ముందస్తు ప్రణాళిక మీరు ఏడాది పొడవునా పెట్టుబడులను విస్తరించడానికి, మరింత పన్ను రహిత వడ్డీని సంపాదించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.

## నైపుణ్యతను చాటిన విద్యార్థిని అనుకృతికి అభినందనలు

### -వివేకానంద పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ రవీందర్ సుజాత




**సుల్తానాబాద్, మార్చి 14(నినాదం న్యూస్):**
నైపుణ్యతను చాటిన విద్యార్థిని అనుకృతికి వి వేకానంద పాఠశాల చైర్మన్కరస్పాండెంట్ రవీం దర్ సుజాత అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని వివేకానంద పాఠ శాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని అ నుకృతి నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎ డ్యుకేషన్ వారు నిర్వహించిన ఆన్లైన్ పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినందుకు రన్ దీప్ సింగ్ జగ్పాల్ చైర్మన్ పంపించిన సర్టి ఫికెట్ ఆఫ్ పార్టిసిపేషన సర్టిఫికెట్ను పాఠశాల చైర్మన్ కరస్పాం డెంట్ రవీందర్ సుజాత అం దజేశారు. ఈ సందర్భంగా అనుకృతి నీ విద్యలో నైపుణ్యం చాటినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి, కాలేజ్ ప్రిన్సిపల్ చందు, వైస్ ప్రిన్సిపల్ రజిత పాల్గొన్నారు.

## ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ శ్రేణులు




**సుల్తానాబాద్, మార్చ్ 14 (నినాదం న్యూస్):**
బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యత లు చేపట్టిన ఎస్ ఐ సిహెచ్ శ్రవణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి శు భా కాంక్షలు తె లియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొ న్నమనేని బాలాజీ రావు పార్టీ ప్రెసిడెంట్ పురం ప్రేమ్ చందర్ రావు సుద్దాల,గర్రెపల్లి,కనుకుల సింగల్ విండో చైర్మన్ లు మహిపాల్ రెడ్డి. సం దీప్ రావు,రాజా మల్ల రెడ్డి మార్కెట్ చైర్ పర్సన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్,గట్టేపల్లి ఎంపీటీసీ శీలం శంకర్ మాజీ ఎంపీటీసీ పల్ల సురేష్ ,బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అరుణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

### -ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**పెద్దపల్లి, మార్చి 14 (నినాదం న్యూస్):**
జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుండి మార్చి 14 వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగాయని అన్నారు. ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించడం లో విధులు నిర్వర్తించిన అధికారులందరిని ఆమె అభినందించారు. మొత్తం 24 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ప్రతి పరీక్షా సెంటర్లో పోలీసు బందోబస్తు కల్పించి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించినట్లు ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## గ్రామ ప్రజలు ఆరోగ్య కేంద్రం వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని

### -ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు



**సుల్తానాబాద్, మార్చి 14 (నినాదం న్యూస్):**
గ్రామ ప్రజలు ఆరోగ్య కేంద్రం వైద్య సేవలను స ద్వినియోగం చేసుకోవాలని అని ఎలిగేడు ఎంపీ పీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు స్పష్టం చేశా రు. ఈ మేరకు పెద్దపల్లిజిల్లా ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారుల తో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లా డుతూ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటు నుం డి సేవలందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మం లో జడ్పీ వైస్ చైర్మన్ మండిగా రేణుక రా జానర్సు,స్థానిక ఎంపీటీసీ కొత్తిరెడ్డి ,ప్రేమలత కమలాకర్ రెడ్డి,ఎంపీడీఓ భాస్కర్ రావు,ఎంపీ వో అనిల్ రెడ్డి,మెడికల్ ఆఫీసర్ క్రిస్టియానా, గ్రా మ స్పెషల్ ఆఫీసర్, యశస్వి మాజీ సర్పంచ్ స్వప్న కుమార్,ఏఎన్ఎం,ఆశాలు,వైద్య సిబ్బం ది, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## భరోసా సెంటర్‌ను తనిఖీ చేసిన ఎస్పీ!



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని భరోసా సెంటర్ ను ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్ గురువారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ,భద్రతకు భరోసా ఇచ్చే విధంగా మహిళల,పిల్లల సమస్యల తక్షణ పరిష్కారం చూడడమే లక్ష్యంగా ఈ భరోసా ఏర్పాటు చేయడమైనది అన్నారు. కావున బాధితులకు సత్వర న్యాయం చేసే దిశగా పనిచేయాలని భరోసా సెంటర్ సిబ్బందికి తెలిపారు. బాధితుల నుండి అందిన పిర్యాదు కు వెంటనే పరిశీలించి సత్వర సేవలు అందించాలని సూచించారు. అనంతరం భరోసా సెంటర్ రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్,డి.సి.అర్.బి.ఇన్స్పెక్టర్ రమేష్,భరోసా సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌ను సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- 2 కోట్ల 70 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా నుండి గట్టేపల్లి రోడ్డు వరకు డబుల్ రోడ్డు, (ఫోర్ లైన్) సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు శంకుస్థాపన





**సుల్తానాబాద్, మార్చి 14 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ ను సుందరంగా తీర్చిదిద్దడమే ల క్ష్యం అని పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు ధీమా వ్యక్తం చేశారు. ఈ మే రకు సుల్తానాబాద్ మండల కేంద్రం లో కే డి సి సి బి నూతన భవన నిర్మాణం కోసం 83 లక్షల నిధులతో,అలాగే డి ఎం ఎఫ్ టి నిధులు 2 కోట్ల 70 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేయనున్న నాలుగు వరసల రహదారుల రోడ్డు నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు ముఖ్య అతిథిగా హాజరై శం కుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ అంబేద్కర్ చౌరస్తా నుండి 2 కోట్ల 70 లక్షల నిధులతో గట్టేపల్లి రోడ్డు వరకు డబుల్ రోడ్డు (4 వరసల)డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పా టు చేసి అధునాతనమైన రోడ్డును నిర్మాణం చే యనున్నట్లు తెలిపారు. అలాగే సుల్తానాబాద్ మున్సిపల్ ను సుందరంగా తీర్చిదిద్దేందుకు సిసి రోడ్లు కోట్లాది రూపాయలతో నిర్మాణం చేస్తామ న్నారు. అంతేకాకుండా సుల్తానాబాద్ నుండి త రలిపోయిన అన్ని కార్యాలయాలను తీసుకు వచ్చే బాధ్యత నాది అని విశ్రాంతి భవనాన్ని ఆ ధునీకరణ చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 25 లక్షలతో సిసి సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి శం కుస్థాపన చేశారు. స్థానిక చెరువు రోడ్ లో గురు వారం పట్టణ ప్రగతి నిధులు 25 లక్షలతో నూ తనంగా నిర్మాణం చేయనున్న సైడ్ డ్రైనేజీ కి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, కౌన్సిల ర్లు ఉట్ల వరప్రదీప్,దున్నపోతుల రాజయ్య, కూ కట్ల గోపి, చింతల సునీత రాజు,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నే తలుమినుపాలప్రకాష్ రావు,అంతటి అన్నయ్య గౌడ్ ,దామోదర్రావు,సాయిరి మహేందర్, చిలుక సతీష్ ,పన్నాల రామన్న తోపాటు అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకే పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించాలి

- మాదిగలను రాజకీయంగా వాడుకుంటున్న పార్టీలు
- మా కులానికి టికెట్ ఇవ్వకుంటే మాదిగల తడఖా చూపిస్తాం
- లోకల్ నాయకులపై ఎందుకీ వివక్ష పెద్దపల్లి పార్లమెంట్ మాదిగ ఐక్య వేదిక



**పెద్దపల్లి, మార్చి 14 (నినాదం న్యూస్):**
మాదిగ సామాజిక వర్గానికి చెందిన స్థానిక నేతలకే పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాదిగ నేతలు పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు గురువారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మాదిగ ఐక్యవేదిక నాయకులు బాపయ్య, సదానందం, ప్రభాకర్ లు మాట్లాడుతూ స్థానికంగా ఉంటున్న మాదిగ నేతలకు ఈసారి అవకాశం కల్పించాలంటూ రాష్ట్రంలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీలకు వినతి పత్రాలు సమర్పించామని అయినా ఆ పార్టీలలో చలనం లేదని వారికి మాదిగ తడాఖా అంటే ఏంటో చూపిస్తాం అని హెచ్చరించారు. ఈ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో ఎస్సీ రిజర్వేషన్ ప్రవేశపెట్టిన నాటి నుండి కేవలం ఒకరు ఇద్దరు మాదిగలకు మాత్రమే ఎంపీ అయ్యే అవకాశం దక్కిందని మూడు లక్షలకు పైగా జనాభా ఉన్న తమకు అన్యాయమే జరుగుతుందని రాజకీయ పార్టీలు తమని ఓటు బ్యాంకు మాత్రమే చూస్తున్నారని విమర్శించారు. కొన్ని పార్టీలు ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారికే టికెట్లు కేటాయించారని కాంగ్రెస్ పార్టీ అయినా పెద్దపెల్లి ఎంపీ టికెట్ ను మాదిగలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు మూడు లక్షలకు పైగా ఉన్నాయని తమ సామాజిక వర్గానికి చెందిన వారికి టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గ మాదిగ ఐక్యవేదిక ఇన్చార్జి మామిడిపల్లి బాపయ్య, పల్లె సదానందం, కాంపెల్లి ప్రభాకర్, కోటగిరి పాపన్న, కట్కూరి సందీప్, పెరక శంకర్, రాజయ్య, చిలుక తిరుపతి, పులిపాక రీనా, బుష్పాక సంతోష్, గాజుల శ్రీనివాస్, రామిళ్ళ బాపు, రేగుంట సునీల్, రామగిరి శ్రీపతి, మంతెన మల్లేష్,బుల్లి బాబన్న, ఎర్ర రమేష్, జి లింగన్న ,ఎం శ్రావణ్ ,కే అశోక్, కల్లెపల్లి అశోక్, న్యాతరి ప్రభాకర్ , ఆరేపల్లి శ్యాంసుందర్, ఎన్ దేవేందర్, కాసిపేట సాగర్ , బూడిద తిరుపతి , గొట్టే రాజయ్య, పల్లె సదయ్య, రీనా , లక్ష్మీ , కమల తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 14 (నినాదం న్యూస్):**
నియోజకవర్గ ప్రజల సేవకై నిత్యం క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటానని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ దంపతులు,యువ నాయకులు వంశీకృష్ణ లు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యనారాయణ వ్రతం అనంతరం క్యాంపు కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికై నిత్యం క్యాంపు కార్యాలయంలో అందుబాటు ఉంటు వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటు పరిష్కార దిశగా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్న పెద్దపల్లి ఎమ్మెల్యే

- నియోజకవర్గం మొత్తం సుడిగాలి పర్యటనలు
- శంకుస్థాపనలతో బిజీ బిజీ



**పెద్దపల్లి, మార్చి 14 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే విజయ రమణారావు పరుగులు పెట్టిస్తున్నారు. నియోజకవర్గంలో ప్రతిరోజు అభివృద్ధి శంకుస్థాపన పనులు చేసుకుంటూ నియోజకవర్గం మొత్తం ప్రతి గ్రామంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. గురువారం రోజున పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో 2 కోట్ల10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన 15 దుకాణ సముదాయ భవనాలను ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎలక్షన్ టైంలో కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు. ఓదెల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామం నుండి కాల్వశ్రీరాంపూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామం వరకు నూతన బి.టి రోడ్డు నిర్మాణం డి ఎం ఎఫ్ టి నిధులు 3 కోట్ల రూపాయల నిధులతో శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి, జెడ్పీటిసి, పట్టణ కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఓదెల లో ఎంపీపీ రేణుక , మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## షాదీఖానా స్థలం కాపాడాలని జిల్లా అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 14 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని షంషీర్ నగర్ లో గల షాదీఖానా స్థలం కబ్జా విషయమై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ కు స్థానిక మైనార్టీ నాయకులు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎక్కడో నిర్మాణం అయి ఉన్న అనధికార ఇంటిపై రెండు తప్పుడు నెంబర్లు తీసుకొని కొంతమంది అక్రమార్కులు షాదీఖానా భూమిని కబ్జా చేసి అక్షరాలా 57లక్షల 39వేల రూపాయలకు క్రయ విక్రయాలు జరిపారని వారు ఆరోపించారు. గత కొద్ది రోజుల క్రితం ప్రజాభవన్ లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా బెల్లంపల్లి తహసీల్దార్ విచారణ చేసి వాస్తవానికి ఈ స్థలం అప్పట్లో పంచాయతీ రాజ్ సెక్రటరీకి అప్పాజెప్పారని అలాగే ప్రభుత్వ నిధులతో కొంత నిర్మాణం కూడా జరిగినట్లు వారు వివరించారు. షాది ఖానా స్థలం కబ్జా విషయమై జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్,మున్సిపల్ కమిషనర్ లు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నత అధికారులు ఈ నెల 9న మెమో జారీ చేశారని వారు తెలిపారు. ఈ విషయమై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మైనార్టీ నాయకులు అన్వర్ ఖాన్,ఖలీద్,అమానుల్లా ఖాన్,అయ్యుబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసంపల్లికి శ్రీనివాస్‌కు అడ్వకేట్‌ల మద్దతు !



**గోదావరిఖని మార్చి 14 (నినాదం న్యూస్ ):**
ప్రముఖ వ్యాపారవేత్త , మైత్రి రిసార్ట్స్ అధినేత ఆసంపల్లి శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని గోదావరిఖని కి చెందిన పలువురు న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. పెద్దపెల్లి లోక్ సభ నియోజకవర్గంలో నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆసంపల్లి శ్రీనివాస్ గురువారం నాడు పలువురు న్యాయవాదులను కలుసుకొని తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు . ఇందుకు సానుకూలంగా స్పందించిన పలువురు న్యాయవాదులు ఆసంపల్లి శ్రీనివాస్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన స్థానికుడు ఆసంపల్లి శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని , ఆయన గెలుపు కోసం న్యాయవాదుల అందరం కృషి చేస్తామని తెలిపారు. గోదావరిఖనిలోని స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయవాది ఆసంపల్లి రవి నేతృత్వంలో పలువురు న్యాయవాదులను ఆసంపల్లి శ్రీనివాస్ కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు , కేంద్ర కమిటీ సభ్యులు శ్రీమతి శైలజ, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గోశిక ప్రకాష్, మహిళా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షురాలు శ్రీమతి వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి శ్రీలత, మాదిగ లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి పెరుక మనోహర్ ,నేతకాని లాయర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ట్రెజరర్ ఎండి ఉమర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరుగురాల సంతోష్ ,మార్కాపూర్ తిలక్, పల్లవి , రజిత ,శోభ ,ప్రవల్లిక , భాగ్య ,రమ్య , శ్రీకాంత్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు . తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన న్యాయవాదులకు పెద్ద పెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఆశిస్తున్న ఆసంపల్లి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## అధిక సాంద్రతల ప్రత్తి సాగుపై అవగాహన సదస్సు!

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతువేదికలో గురువారం రోజున అధిక సాంద్రతలో పత్తి సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, కొమరం భీం ఆసిఫాబాద్ వ్యవసాయ శాఖ ,కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి వారు పాల్గొన్నారు. ఆసిఫాబాద్ సిరిపూర్ యూత్ మండలాల సహాయ వ్యవసాయ సంచాలకులకు మండల వ్యవసాయ అధికారులకు వచ్చే వానాకాలంలో అధిక సాంద్రత పద్ధతిలో ప్రతి సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శివకృష్ణ మాట్లాడుతూ గత సంవత్సరం జాతీయ పత్తి పరిశోధన కేంద్రం నాగపూర్ వారి సహకారంతో మంచిర్యాల జిల్లాలో 165 ఎకరాల లో అధిక సాంద్రత పద్ధతిలో ప్రతి సాగు చేయడం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. అనంతరం అధికారుల శాస్త్రవేత్తల చర్చ గోష్టి నిర్వహించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు విచక్షణారహితంగా రసాయనిక ఎరువులు క్రిమసంహారకాలు వాడడం శాస్త్రవేత్తల సూచనల మేరకు వాడుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞానం కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ తిరుపతి ,నాగరాజు ఏవో మంజుల రాకేష్, రైతులు పాల్గొన్నారు.

## హామీలు ఇచ్చి అమలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 14 (నినాదం న్యూస్):**
ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీలను100రోజులలో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను మరిచిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బిఆర్ఎస్ అధిష్టానం పెద్దపల్లి పార్లమెంటు పార్టీ టికెట్ కేటాయించిన సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నివాసంలో ఏర్పాటు చేసిన బెల్లంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల,నాయకుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అబద్ధపు ప్రచారాలు,నెరవేరని హామిలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. జనవరి నెలలో పెన్షన్ దారులకు పెన్షన్ ఎగనామం పెట్టి,ఈనెల వరకు పెన్షన్ లు గాని,ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేదన్నారు. రైతు పెట్టుబడి సహాయం అయిన రైతుబంధు ఇప్పటివరకు రెండున్నర ఎకరాల వారికే వచ్చిందని,ఆపై వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్న రైతులకు రైతుబంధు పడలేదని ఆయన వివరించారు. ప్రతిరోజు ఎక్కడ చూసినా కరెంటు కోతలతో ప్రజలు,రైతులు తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని దయనీయస్థితిలో జీవిస్తున్నారని అన్నారు. అసలు రుణమాఫీ ఊసే లేదని,రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు అనేక ఇబ్బందులు మొదలయ్యాయన్నారు. దేశ చరిత్రలోనే ఎ ముఖ్యమంత్రి మాట్లాడని విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడే విధానం సరైంది కాదన్నారు. పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థిత్వానికి తనను ప్రకటించిన బిఆర్ఎస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం। తెలంగాణ
15 మార్చి 2024
www.ninadam.co.in

## ఘనంగా వీడ్కోలు సమావేశం...



**కోదాడ,మార్చి 14(నినాదం న్యూస్):** అనంతగిరి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కొల్లు రామ తులసి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని ఉచితంగా పంపి ణీ చేశారు. సమావేశంలో హెచ్ఎం భారతి దాత రామతులసిని అభినందిస్తూ విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,కొల్లు రామ తులసి, సుకన్య శ్రీనివాసరావు, గఫార్, ఏడుకొండలు, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందించాలి

**జిల్లా మండల అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 14 (నినాదం న్యూస్):** మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు బుధవారం రాత్రి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తో కలసి వివిధ శాఖల జిల్లా,మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, ఇందుకు అవసరమైన, చేపట్టాల్సిన చర్యలపై విద్యుత్ శాఖ, ఆర్ డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులుకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తును అందజేసే గృహజ్యోతి పథకాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, ఈ పథకంలో అర్హత ఉండి లబ్ధి పొందని వారెవరైనా ఉంటే అధికారులు వారిని గుర్తించి అర్హులైన అందరికీ గృహ జ్యోతి అందేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి మంచి నీటి సమస్య ఏర్పడకుండా తగు చర్యలు చేపట్టాలని చెప్పారు. వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూసేందుకు జిల్లాలో ఉన్న మంచినీటి వనరులు, అవసరమైన తాగునీటి పరిమాణం, సమస్యలు అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీ లపై దరఖాస్తులు స్వీకరించామని, ఇంకా ఎవరైనా అర్హులుంటే జిల్లాలోని అన్ని ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాలల్లో ప్రజాపాలన సహాయక కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందని అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆరు గ్యారంటీ లు అమలు చేస్తామని చెప్పారు.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సేకరించిన దరఖాస్తులలో తప్పులు లేకుండా సరి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా తగు చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా మంచినీటి సమస్య వస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు,వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు
# 010 పద్దు కింద వేతనాలు ఇవ్వాలి



**చింతపల్లి, మార్చి 14 ( నినాదం న్యూస్):** తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వేతనాలను 010 పద్దు కింద చెల్లించాలని మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో గురువారం తమ నిరసనను వ్యక్తం చేశారు. అదేవిధంగా గత పదేళ్లుగా ఆంగ్లమాధ్యమంలో బోధన చేస్తూ, ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నప్పటికీ సకాలంలో వేతనాలు అందుకోలేక పోతున్నామని ఆవేదనను వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమ వేతనాలు సకాలంలో అందుతాయని భావించినప్పటికీ అందడం లేదని బాధను వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

తక్షణమే ప్రభుత్వం స్పందించి, విద్యాశాఖ అధీనంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుల మాదిరి 010 పద్దు

కింద ప్రతీనెల 1న వేతనాలు మంజూరు చేయాలని మోడల్ స్కూల్ జె.ఎ.సి. తరపున ప్రభుత్వానికి మనవి చేశారు. అదేవిదంగా గత రెండు నెలలుగా తమకు జీతాలు రాలేదని హెచ్ బి టి.ఉపాద్యాయులు నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీజేపీ 370 సీట్లు గెలిస్తే... అందులో మల్కాజిగిరి పార్లమెంట్ సీటు ఉండాలి...

**తనను ఆశీర్వదించి గెలిపిస్తే మల్కాజిగిరి ని అభివృద్ధిలో ముందు నిలుపుతా... మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్**





**మల్కాజిగిరి, మార్చి14(నినాదం న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో 370 సీట్లను బీజేపీ గెలుచుకుంటే, అందులో ఒకటి మల్కాజిగిరి పార్లమెంటు ఉండాలని, నిండు మనసుతో తనను ఆశీర్వదించి, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ ఈటల రాజేందర్ కోరారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం లోని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మౌలాలి డివిజన్ మారుతి నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయంలో పలు కాలనీల పాలకమండలి (అసోసియేషన్)ల సభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మౌలాలి డివిజన్ అధ్యక్షులు సాయిబాబా అధ్యక్షత వాహించగా, ముఖ్య అతిధిగా మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ జనధన్ అకౌంట్ ఓపెన్ అయ్యాక భారతదేశంలో ప్రతిఒక్కరికి అకౌంట్స్ ఉన్నాయని, చదువురాని అమాయకులు కూడా డిజిటల్ ట్రాన్షక్షన్ ను వాడుతున్నారు. డిజిటల్ పూర్తిగా రావడానికి అమెరికాలో పదేళ్లు పడితే, మనదగ్గర మూడేళ్ళే పట్టిందన్నారు. మోదీ పాలనలో విమానాశ్రయాల సంఖ్య డబుల్ అయ్యింది. అప్పుడు రోజుకు 11 కిలోమీటర్ల నేషనల్ హైవేలు నిర్మిస్తే ఇప్పిడు 28 కిలోమీటర్లు వేస్తున్నారు. మౌలికవసతుల మీద ఎక్కువ ఖర్చుపెడుతున్న దేశం మనది. ఒకప్పుడు మేడ్ ఇన్ చైనా, జపాన్ కానీ ఇప్పుడు మేడ్ ఇన్ ఇండియా. ప్రపంచంలో సెల్ ఫోన్ తయారీలో రెండవ దేశం భారత్. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ 600 కోట్లు, కాచిగూడ రైల్వే స్టేషన్ 400 కోట్లు నాంపల్లి రైల్వే స్టేషన్ 350 కోట్లతో బాగు చేస్తున్నారు. ఉత్తగా గీకి సున్నాలు వేయడం కాదు వాటి రూపురేఖలే మారుస్తున్నారు. 500 ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న రామమందిరాన్ని కట్టి 140 కోట్ల ప్రజల విశ్వాసాన్ని కాపాడారు. అరబ్ దేశంలో కూడా గుడి కట్టించిన మహనీయుడు నరేంద్ర మోదీ అన్నారు.

నాజీవితం తెరిచిన పుస్తకం. నేను రాజకీయనాయకుణ్ణి అని గర్వంగా చెప్తున్న. రాజకీయనాయకుడు గొప్పగా ఎదిగిన వాడై ఉండాలి. ప్రజల బాధలు తీర్చే వాడై ఉండాలి. మోదీ కి దేశప్రజలే ఆయన కుటుంబం. ఊరికే ఆయన్ను ప్రేమించడం లేదు. నేను మీ పాలకున్ని కాదు సేవకున్ని అని చేపుకుంటున్నారు. మున్సిపల్ కార్మికుల కాళ్ళు కడిగిన ప్రధాని ఎవరైనా ఉన్నారా? వారి స్థాయిని పెంచిన వారు మోడీ. గోకుల్ చాట్, సాయిబాబా గుడి పేలుళ్లు ఈ పదేళ్లలో లేవు. వ్యాపారస్తులు కూడా మోదీ కే ఓటు వేస్తాం అంటున్నారు. ప్రశాంతంగా ఉన్నాం అంటున్నారు. ప్రతిపక్షాల వారు 200 కోట్లను పెట్టేవాళ్లను వెతుకుతున్నారు. డబ్బులు పట్టుకుని వస్తారు. అప్రమత్తంగా ఉండండి. మొన్న హుజూరాబాద్ లో నన్ను దొంగదెబ్బ కొట్టి గెలిచారు. కేసీఆర్ డైరెక్షన్ లో తడిబట్టలమీద.. చచ్చిపోతాం అని బ్లాక్ మెయిల్ చేసి గెలిచారు. చెడపకురా చెడేవు అన్నట్టు అయ్యారు. మల్కాజిగిరి ప్రజలు చైతన్యవంతులు నచ్చితే నెత్తికి ఎత్తుకుంటారు. లేదంటే బండకేసి కొడతారు. మంచి ఎందో, చెడు ఏందో తెల్సినవాళ్లు. మోదీ 370 సీట్లను గెలవాలనుకుంటున్నారు, అందులో మల్కాజిగిరి కూడా ఉండాలని నేను మిమ్ముల్ని ఓటు అడగడానికి వచ్చాను. నిండుమనసుతో ఆశీర్వదించండి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు వీకే మహేష్, టీం సాయి, గోపు రమణారెడ్డి, రామచందర్, లింగారావు, ఉమా, మేకల మోహన్ యాదవ్, జీడి బాలచందర్ గౌడ్, శివ, శ్రీను, నాయకులు, కార్యకర్తలు, పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



సినిమా నినాదం

## సినిమాల ఎంపికలో రాజమౌళి సలహా పాటిస్తా

### బాలీవుడ్ టి అలియా భట్ వెల్లడి

**సినిమాల ఎంపిక విషయంలో తనకు** రాజమౌళి సలహా ఇచ్చారని నటి అలియా భట్ తెలిపారు. ఆయన దర్శకత్వంలో 'ఆర్ఆర్ఆర్'లో నటించిన మెప్పించారు అలియా. తాజాగా ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దర్శకధీరుడు ఇచ్చిన సలహాను పంచుకున్నారు. 'చిత్రాలను ఎంపిక చేసుకొనే విషయంలో నేను మొదటి నుంచి ఒత్తిడికి లోనవుతుంటాను. అదే విషయం రాజమౌళికి చెప్పాను. 'ఏది ఎంచుకున్నా ప్రేమతో చేయండి. అప్పుడు సినిమా ఫలితం ఎలా ఉన్నా ప్రేక్షకులు మీ నటనను ప్రశంసిస్తారు. మీకు కనెక్ట్ అవుతారు. ఈ ప్రపంచంలో ప్రేమతో చేసే పనికి మించిన గొప్పది ఏదీ లేదు' అని ఆయన చెప్పారు. అప్పటి నుంచి అదే పాటిస్తున్నా. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా వద్దకు వచ్చిన ప్రతి కథకు ఓకే చెప్పేదాన్ని. నిజం చెప్పాలంటే నాకు సహనం తక్కువ. ఇప్పుడు ఆ పద్ధతి మారింది. ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు ఎంతకష్టమైన పాత్రనైనా అంగీకరించాలని నిర్ణయించుకున్నా' అని అలియా తెలిపారు. ప్రస్తుతం అలియా ప్రధానపాత్రలో 'జిగ్రా' రూపొందుతోంది.వాసన్ బాలా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తన ప్రొడక్షన్స్‌పై కరణ్ జోహార్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రమిది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సెప్టెంబర్ 27న విడుదల కానుంది. సామాజిక మాధ్యమాల వేదికగా సెట్స్ నుంచి కొన్ని ఫొటోలను అలియా పంచుకోగా అవి ఆకట్టుకున్నాయి..

# మమితా బైజు నటన అద్భుతం


### ప్రేమలు హీరోయిన్‌కు రాజమౌళి కితాబు



**'గిరిజ (గీతాంజలి ఫేమ్), సాయి పల్లవి (ఫిదా ఫేమ్)** ఎలా అయితే మ్యాజిక్ క్రియేట్ చేశారో మమితా బైజు అలా చేసింది. ఎంతో చలాకీగా నటించింది'.. 'ప్రేమలు' సక్సెస్ మీట్‌లో యంగ్ హీరోయిన్‌కు డైరెక్టర్ రాజమౌళి ఇచ్చిన ప్రశంస ఇది. అగ్ర దర్శకుడు ఇలా అభిప్రాయం వ్యక్తం చేయడంతో ఇప్పుడు అందరి దృష్టి ఆమెపై పడింది. మలయాళంలో విజయవంతమైన 'ప్రేమలు' సినిమాని అదే పేరుతో రాజమౌళి తనయుడు కార్తికేయ తెలుగులో విడుదల చేశారు. కంటెంట్ బాగుంటే ఏ భాషలో తెరకెక్కిన చిత్రాన్నైనా తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారనేది ఈ సినిమాతో మరోసారి రుజువైంది. నటీనటులు, దర్శకుడు.. అందరూ ఇక్కడి వారికి కొత్తే. కానీ, వారి ప్రతిభ కట్టిపడేసింది. ముఖ్యంగా మమిత అందం, అభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌వేర్ ఎంప÷-లాయ్ రీనూ పాత్రలో ఒదిగిపోయి ఎంతోమందికి అభిమాన నటిగా మారింది. దీంతో, సామాజిక మాధ్యమం ఎక్స్ (ఇంతకుముందు ట్విటర్)లో.. ఆమె గతంలో ఇచ్చిన ఇంటర్వ్యూ క్లిప్పింగ్స్, 'ప్రేమలు'లోని పాటలు, ఆమె ఫొటోలు వైరల్ అయ్యాయి. 'న్యూ క్రష్', 'క్యూట్' అంటూ కామెంట్లు వెల్లువెత్తాయి. నేరుగా తెలుగులో నటించకపోయినా డబ్బింగ్ చిత్రంతో ఇంతటి క్రేజ్ సొంతం చేసుకోవడం విశేషం. ఈ అందాల భామకు కోలీవుడ్‌లో వరుస అవకాశాలు వస్తున్నాయి. జీవీ ప్రకాశ్ కుమార్ సరసన ఆమె నటించిన 'రెబల్' మార్చి 22న విడుదల కానుంది. విష్ణు విశాల్ హీరోగా తెరకెక్కనున్న ఓ చిత్రంలో మమిత హీరోయిన్‌గా ఫిక్స్ అయిందని సమాచారం. ఈ బ్యూటీకి 'ప్రేమలు'

16వ సినిమా. మిగిలిన చిత్రాలన్నింటిలో సపోర్టింగ్ క్యారెక్టర్లు ప్లే చేసింది. ఈ ముద్దుగుమ్మ నటించిన తొలి చిత్రం 'సర్వోపరి పలక్కరన్' (2017). ఆమె నటించిన 'హనీ బీ 2: సెలబ్రేషన్స్' అదే ఏడాది విడుదలైంది. 'డాకినీ', 'స్కూల్ డైరీ', 'వికృతి', 'కిలోమీటర్స్ అండ్ కిలోమీటర్స్', 'ఆపరేషన్ జావా' వంటి విభిన్నతరహా కథల్లో భాగమైంది. 'ఖోఖో' (2021) సినిమాలో ఖోఖో గేమ్ టీమ్ కెప్టెన్‌గా వైవిధ్యం ప్రదర్శించి, ఉత్తమ సహాయ నటిగా 'కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ అవార్డు' అందుకుంది. గతేడాది 'ప్రణయ విలాసం', 'రామచంద్ర బాక్ అండ్ కో' సినిమాలతో మలయాళ ప్రేక్షకుల్ని అలరించింది. తెలుగు సినిమాలంటే ఇష్టమని, తాను చూసిన తొలి తెలుగు చిత్రం 'మగధీర' అని మమిత ఓ సందర్భంలో తెలిపింది. ఆ చిత్రాన్ని, 'ఈగ'ను ఎన్నోసార్లు చూశానని చెప్పింది. అల్లు అర్జున్ అభిమానినని, ఆయనతో కలిసి నటించే ఛాన్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తన మనసులో మాట బయటపెట్టింది. కేరళలోని కొట్టాయంలో జన్మించిన మమిత ప్రస్తుతం.. సైకాలజీలో గ్రాడ్యుయేషన్ చేస్తోంది. పాఠశాల రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేది. కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకుంది. అలా ఓసారి స్కూల్‌లో ఇచ్చిన ప్రదర్శనకు సంబంధించిన ఫొటో ఆమెకు 'సర్వోపరి..'లో అవకాశం తెచ్చిపెట్టింది. అలా నటనపై ఆసక్తి లేకుండానే తెరంగేట్రం చేసింది. అప్పుడు తొమ్మిదో తరగతి చదువుతుంది. ఆమె తండ్రి బైజు.. వైద్యుడు. తనలాగే కుమార్తెనూ డాక్టర్‌ని చేయాలనుకున్నారాయన. కానీ, మమితకు అది ఇష్టం లేదట. సినీ రంగంలోనే రాణిస్తానంటోంది.

# రవికుల రఘురామ ట్రైలర్ విడుదల




పాజిటివ్ వైబ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ చిత్రం 'రవికుల రఘురామ'. చంద్రశేఖర్ కానూరి దర్శకత్వంలో.. సినిమా నిర్మాణం పట్ల ఎంతో ప్యాషన్ ఉన్న శ్రీధర్ వర్మ సాగి నిర్మిస్తున్నారు. యువ హీరో గౌతమ్ సాగి, అందాల భామ దీప్సిక జంటగా నటిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి స్పందనను రాబట్టుకున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు విడుదలైన 'చందమామే', 'ప్రాణాలే' సాంగ్స్ శ్రోతలని అలరించగా.. తాజాగా మేకర్స్ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను విలక్షణ నటుడు విజయ్ సేతుపతి చేతుల మీదుగా విడుదల చేశారు.ట్రైలర్ విడుదల అనంతరం విజయ్ సేతుపతి మాట్లాడుతూ.. ట్రైలర్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. మార్చి 15న విడుదల కాబోతున్న ఈ సినిమా పెద్ద విజయం సాధించాలి. అలాగే ఈ సినిమాకు వర్క్ చేసిన నటీనటులు, సాంకేతికనిపుణులందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను. చిత్ర విడుదల సందర్భంగా మూవీ యూనిట్‌కు అభినందనలు తెలియ జేస్తున్నానని అన్నారు. చిత్ర దర్శకనిర్మాతలు మాట్లాడుతూ.. ట్రైలర్ విడుదల చేసిన విలక్షణ నటుడు విజయ్ సేతుపతికి మా టీమ్ తరపున ధన్యవాదాలు. ఆయన ఇచ్చిన సపోర్ట్‌తో ఈ సినిమా రేంజే మారిపోయింది. ట్రైలర్ ఆయనకు నచ్చినందుకు సంతోషంగా ఉంది. ట్రైలరే కాదు.. సినిమా కూడా చాలా బాగా వచ్చింది. ముఖ్యంగా సంగీత దర్శకుడు సుకుమార్ పమ్మి ఈ సినిమా కోసం ప్రాణం పెట్టేశారు. సినిమా విడుదల తర్వాత ఒక మంచి సినిమా తీశామని మాకు, చూశామని ప్రేక్షకులకు అనిపించేలా.. ఈ సినిమా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు.





## శేఖర్ కమ్ములతో నాగ్, ధనుష్ సినిమా

కుబేర' కోసం దర్శకుడు శేఖర్ కమ్ములతో చేతులు కలిపారు కథానాయకులు ధనుష్, నాగార్జున. ఈ ముగ్గురి కలయికలో రూపొందుతోన్న ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రష్మిక కథానాయిక. ఈ సినిమా కొత్త షెడ్యూల్ బ్యాంకాక్‌లో ప్రారంభమైనట్లు చిత్ర బృందం బుధవారం ప్రకటించింది. నాగార్జునతో పాటు మరికొందరు కీలక నటులు ఈ చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఈ షెడ్యూల్‌లో భాగంగా యాక్షన్‌తో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించ నున్నారు. మాఫియా నేపథ్యమున్న ఓ ఆసక్తికర కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, ఛాయాగ్రహణం: నికేత్ బొమ్మి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741